తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
మంగళవారం 25.02.2025 | సంపుటి : 11 సంచిక : 225 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మార్చి 3న నోటిఫికేషన్

10 నుండి నామినేషన్ల ప్రక్రియ

20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్య వతి రాథోడ్‌లు బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్ఐఎమ్ నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది.

మిగతా 2లో..




## భాజపా బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

పోటీలేకుండా ఎవరికి ఓటు వేయాలని పిలుపునిస్తున్నారు?

- ప్రజలు బీఆర్ఎస్ ముసుగు చించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు
- నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడని వెల్లడి

బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడని బీఆర్ఎస్ అసలు రాజకీయ పార్టీయే కాదు. మెట్రో విస్తరణ,మూసీ సుందరీకరణను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నాడు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రాష్ట్ర రైతులతో పోటీ పడి పంటలు పండిస్తారు. కేంద్రమంత్రి బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు? మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా..

– నిజామాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి

ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. నిరుద్యోగులకు అండగా నిలిచింది కేవలం కాంగ్రెస్ పార్టీయే. రాబోయే ఒలంపిక్స్‌లో తెలంగాణా నుండి భారీగా పథకాలు రాబోతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారు.పట్టభద్రులు అండగా నిలిచి ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

– కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారసభలో సీఎం రేవంత్ రెడ్డి





- ప్రజలు ఓడగొడితే ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు పన్నుతున్నాడు
- ఆయన చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ కడుతున్నాం
- హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణను అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు
- ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్దితో పనిచేస్తున్నాం
- కేసీఆర్,కేటీఆర్‌కు అరెస్ట్ కాకుండా బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారు
- నిజామాబాద్ పట్టభద్రుల ఆత్మీయసమ్మేళనం, కరీంనగర్ ప్రచారసభలో సీఎం రేవంత్

**కరీంనగర్ బ్యూరో,నిజామాబాద్(జనంసాక్షి):** ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం

మిగతా 2లో..




## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

ఎస్ఎల్‌బీసీ టెన్నెల్ వద్ద వీడని ఉత్కంఠ

8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

- రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ సిబ్బంది
- భారీగా బురద, నీరు చేరిక..
- 'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ
- టెన్నల్ వద్ద పరిస్థితిపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా
- బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదు.. ఘటనను రాజకీయం చేస్తున్నారు
- ప్రమాద స్థలిలో సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రి కోమటిరెడ్డి



**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి24(జనంసాక్షి):** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా

మిగతా 2లో..

కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై

## తీర్పు రిజర్వు

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు లో విచారణ జరిగింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై ఇరు వైపుల వాదనలను ముగించిన ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారణకు స్వీకరిస్తూ జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసులు జారీ చేసింది. జిల్లా కోర్టుకు పరిధి లేకుండా ఉత్తర్వులు జారీ చేసిందంటూ వారిద్దరూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఫిర్యాదుదారు రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. ఫిర్యాదుదారు మృతి చెందితే పిటిషన్‌కు విచారణార్హత ఏ విధంగా ఉంటుందని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతిచెందినా పిటిషన్‌ను విచారించవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ మేరకు

మిగతా 2లో..





## కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం

తెలంగాణ-క్వీన్స్‌ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్‌కు నోడల్ ఏజెన్సీగా సింగరేణి

- కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం అందించనున్న ఆస్ట్రేలియా కంపెనీ
- సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్‌లాండ్ సహకారం
- ఆ దేశ ప్రతినిధి బృందంతో డిప్యూటి సీఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి):** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం క్వీన్స్ లాండ్‌బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. సింగరేణిభవన్‌లో నాడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి రోస్‌బేట్స్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టెమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి కీలక ఖనిజాలను ఇప్పటివరకు విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖని జాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి

మిగతా 2లో..

## మీరే తేల్చుకోండి

ఆంధ్రా,తెలంగాణ సీఈలు ఓ నిర్ణయానికి రావాలి

నీటి పంపకాలపై ఇరురాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం




**హైదరాబాద్(జనంసాక్షి):** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి

మిగతా 2లో..

## రహదారులు రక్తసిక్తం

- కుంభమేళా వెళ్లొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం
- మృత్యువాత పడ్డ జహీరాబాద్ వాసులు
- బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి
- పలువురికి తీవ్రగాయాలు

**వారణాసి/సంగారెడ్డి,పాట్నా(జనంసాక్షి):** మహాకుంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా

మిగతా 2లో..

## మానవతాసాయంపై ట్రంప్ కొరడా

2వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు

**న్యూయార్క్(జనంసాక్షి):** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు, మానవతా దృష్టితో సహాయానికీ యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను అమెరికా ప్రభుత్వం ఆపివేసిన విషయం తెలిసిందే. తాజాగా 2 వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. మిగిలినవారిలో కొంతమందిని

మిగతా 2లో..



## భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది



- ఈ విషయాన్ని ప్రపంచబ్యాంకు కూడా చెప్పింది
- భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తుందని నిరూపించాం
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో మోడీ

**భోపాల్(జనంసాక్షి):** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థిక రంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి

మిగతా 2లో..

## దేశమేదైనా తీరుమారని చైనా

న్యూజిలాండ్ సమీపంలో డ్రాగన్ యుద్ధ విన్యాసాలు

**బీజింగ్(జనంసాక్షి):** చైనా చుట్టుపక్కల దేశాలనే కాదు.. సుదూరంగా ఉన్న వాటిని కూడా వేధిస్తోంది. తాజాగా సోమవారం న్యూజిలాండ్ తీరానికి అత్యంత సమీపంలో డ్రాగన్ యుద్ధ నౌకలు లైవ్ ఫైర్ డ్రిల్స్‌ను మొదలుపెట్టాయి. దీనిపై ఆ చిరు దేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచాన్ని శాసించే స్థాయిలో నౌకాదళం (బ్లూవాటర్ నేవీ) సిద్ధం చేయాలని బీజింగ్ ప్లాన్‌లో భాగంగానే వీటిని నిర్వహిస్తున్నట్లు నిపుణులు


మిగతా 2లో..



ఉక్రెయిన్‌కు అమెరికా సాయం

## 100 బిలియన్ డాలర్లే..

ట్రంప్ 500 బిలియన్ డాలర్లు ఇచ్చామనడం సరికాదు : జెలెన్‌స్కీ



**కీవ్(జనంసాక్షి):** రష్యాపై యుద్ధం చేసేందుకు తమకు అమెరికా అందించిన సాయం 100 బిలియన్ డాలర్లే అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ యుద్ధంలో ఆయుధాల కోసం ఇప్పటి వరకు 320 బిలియన్ డాలర్లు ఖర్చుకాగా.. ఇందులో 120 బిలియన్ల డాలర్లను ప్రజల నుంచి సేకరించామని.. మరో 200 బిలియన్ డాలర్లను ఐరోపా సమాఖ్య, అమెరికా అందించాయని జెలెన్‌స్కీ కీవ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. "మొత్తంగా అమెరికా నుంచి 67 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలు.. 31.5 బిలియన్ డాలర్ల బడ్జెట్ సపోర్ట్ మాత్రమే అందాయి. ఎవరైనా సరే దానిని 500 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి అంతమొత్తం ఖనిజ సంపద ఇవ్వమని అడగకూడదు" అని పేర్కొన్నారని కీవ్ ఇండిపెండెంట్ పత్రిక పేర్కొంది. ఉక్రెయిన్‌కు యుద్ధంలో మద్దతు కొనసాగాలంటే బదులుగా 500 బిలియన్ డాలర్ల విలువైన ఖనిజాలను తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ డీల్‌కు కీవ్ కూడా సానుకూలంగా ఉందని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో అమెరికా అధ్యక్షుడు కీవ్‌కు అందించిన సాయాన్ని రకరకాలుగా చెప్పారు. ఓ సందర్భంగా ఏకంగా 350 బిలియన్ డాలర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నేటితో ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. మరోవైపు దీనికి ఒక రోజు ముందు రష్యా ఏకంగా 267 డ్రోన్లతో కీవ్‌పై దాడులు నిర్వహించింది. ఈ స్థాయిలో వీటిని వాడటం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న 'ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్' పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25.02.2025




## తెలంగాణలో ఆమ్జెన్ పెట్టుబడులు

**రూ.1600 కోట్లతో కంపెనీ కార్యకలాపాలు**

**న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్**

**హైదరాబాద్(జనంసాక్షి):**అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను అందిస్తుందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలషెడ్యూల్ విడుదల

తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్మ్ముగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

## రహదారులు రక్తసిక్తం

ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్‌ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

బీహార్‌లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాట్నాలోని మసౌర్హిలోని నూరా వంతెనపై ట్రక్కు, టెంపో వాహనాలు రెండు ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మసౌర్హి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఓ) సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆదివారం రాత్రి నూరా బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో టెంపో, ట్రక్కు రెండు వాహనాలు వంతెనపై నుండి పడిపోయాయి. వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచార మిచ్చారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు' అని ఆయన అన్నారు.


### కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వు

సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కోర్టు పరిధిలేకుండా ఉత్తర్వులు జారీ చేసిందని కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది.

### భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది

బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# భాజపా బీఆర్ఎస్ చీకటి ఒప్పందం



తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. 'బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

**మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్టును అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు.

**ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం**

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):**నిరుద్యోగులకు అండగా నిలిచింది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని గ్రాడ్యుయేట్స్ ను కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోనుందని తెలిపారు. కరీంనగరంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఎంకు పలువురు మంత్రులు ఘనస్వాగతం పలికారు. సీఎంకు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి జ్ఞాపిక అందజేశారు. పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు శాలువాలతో సత్కరించారు. . రాబోయే ఒలంపిక్స్ లో తెలంగాణా నుండి భారీగా పథకాలు రాబోతున్నాయని చెప్పారు. ఈ యూనివర్సిటీ చైర్మన్ గా ఆనంద్ మహీంద్రాను నెలకొల్పామని గుర్తుచేశారు. విప్లవాత్మకమైన మార్పులతో తెలంగాణాను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు కాంగ్రెస్ పట్టం కడుతోందని తెలిపారు. 27వ తేదీన జరుగబోయే ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆనాడు ప్రశ్నించే గొంతు అవసరమయ్యిందని, ఈనాడు ప్రజాస్వామ్య పాలనలో నరేందర్ రెడ్డి గెలుపు అవసరమని చెప్పారు. 317 జీవో పై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టంగా ఉందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు.హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఈగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు..ఈ సమావేశానికి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరే తేల్చుకోండి

హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

## ఉక్రెయిన్‌కు అమెరికా సాయం 100 బిలియన్ డాలర్లే..

నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్‌బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు. మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో కీవ్ సైతం దీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు/గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది.

### దేశమేదైనా తీరుమారని చైనా

అనుమానిస్తున్నారు.ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ మధ్యలో టాస్మాన్ సముద్రంలో రెండు లైవ్ ఫైర్ డ్రిల్స్‌ను చైనా నేవీ నిర్వహించింది. శుక్ర,శనివారాల్లో ఇవి జరిగాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలకు చెందిన ప్రయాణికుల విమానాలకు ఎటువంటి హెచ్చరికలు లేకపోవడంతో.. హఠాత్తుగా తమ మార్గాలను మధ్యలోనే మళ్లించుకోవాల్సి వచ్చింది. దీనిపై న్యూజిలాండ్ రక్షణ మంత్రి జూడిత్ కొల్లిన్స్ స్పందిస్తూ.. ఈ విన్యాసాలు అసాధారణమని పేర్కొన్నారు. ఆ నౌకల వద్ద అత్యాధునిక ఆయుధాలున్నాయని వెల్లడించారు. ఒక నౌకలో 112 లాంచ్ సెల్స్ , యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణలు ఉన్నట్లు పేర్కొన్నారు. వీటి రేంజి సుమారు 540 నాటికల్ మైళ్లు ఉండొచ్చని వెల్లడించారు.ఈ విన్యాసాలపై చైనా ప్రభుత్వ మీడియా స్పందిస్తూ.. పశ్చిమ దేశాలు కూడా వాటి సముద్ర జలాల్లో ఇలాంటి విన్యాసాలకు అలవాటు పడాలని సలహా ఇచ్చింది. చైనా మిలటరీ వ్యహారాల నిపుణుడు షాంగ్ జోంగ్ పింగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ భవిష్యత్తులో చైనా తీరాల్లోనే కాకుండా.. అంతర్జాతీయ జలాల్లో కూడా ఇటువంటి విన్యాసాలు నిర్వహిస్తుందని వెల్లడించింది. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ చైనా యుద్ధవిన్యాసాలు అంతర్జాతీయ చట్టాలను పాటించినా.. తమకు ముందస్తు సమాచారం ఇచ్చి ఉండాల్సిందన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి పోనీ వాంగ్ స్పందిస్తూ.. ఈ పరిణా మాలపై చైనాను వివరణ కోరనున్నట్లు వెల్లడించారు. కానీ, బీజింగ్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆ దేశ విదేశాంగశాఖ స్పందిస్తూ.. ఆస్ట్రేలియా అకారణంగా ఆరోపణలు చేస్తోందని పేర్కొంది.

# ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యం ‌దుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు.

**బీఆర్ఎస్ నేతలకు కనీస మానవత్వం లేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థలి దోమలపెంటకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తూప్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరమర్శించలేదని విమర్శించారు. మీరు చేయని పనులు మేము చేస్తున్నామని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని.. ఆ తర్వాత బీఆర్ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. పదేళ్లు సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని.. కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏమైనా రెస్క్యూలు చేశారా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. లోకోట్రైన్ రాకపోకలకు 9వ కిలోమీటర్ వద్ద అంతరాయం కలిగింది. మరమ్మతులు చేసి సమస్యను పరిష్కించేందుకు సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. టన్నెల్‌లో 11వ కి.మీ నుంచి 2 కి.మీ మేర భారీగా నీరు నిలిచిపోయింది. టన్నెల్‌లో రెండు పంపింగ్ స్టేషన్ల మధ్య భారీ నీరు నిలిచిపోవడంతో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోంది.ప్రత్యేకంగా పంపులు తెప్పించి డీవాటరింగ్ చేస్తున్నారు. అర్ధరాత్రి టీబీఎంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వంద మీటర్ల బురదను దాటి లోపలికి వెళ్లాయి.

## కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం

ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ మరియు మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం మరియు అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ మరియు ఉపాధి శాఖ మంత్రి శ్రీమతి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరపున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మరియు మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని శ్రీమతి రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.

## మానవతాసాయంపై ట్రంప్ కొరడా

మినహాయించి వేలమంది ఉద్యోగులకు బలవంతపు సెలవులు ఇచ్చినట్లు యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపునకు ఫెడరల్ జడ్జి అనుమతించిన తర్వాతే ట్రంప్ యంత్రాంగం ఈ విషయంలో ముందుకెళ్లారు.ప్రభుత్వ ప్రణాళికను నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ (ఆూఉఇ) ఇప్పటికే అనేకమంది యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. తాజాగా తీసుకొన్న ఈ నిర్ణయం మిగిలిన ఉద్యోగుల్లో భయాందోళన కలిగిస్తోంది. అయితే యుఎస్ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఇప్పటికే ఆరోపించిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా దాదాపు 600 మంది ఉద్యోగులను కార్యాలయ భవనంలోకి వెళ్లనీయకుండా నిలిపివేశారు. ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గతవారం తాత్కాలికంగా స్టే ఇచ్చారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులు యూఎస్ఎయిడ్ ద్వారా సాయం అందించడానికి ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని జడ్జి నిలదీశారు.అయినా ట్రంప్ తన చర్యలను సమర్థించుకుంటున్నారు. యూఎస్ ఎయిడ్ ద్వారా భారత్‌లో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి అమెరికా ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పలుమార్లు ఆరోపించారు.

# నిఘా నీడలో వేములవాడ

- నేటి నుంచి మహాశివరాత్రి జాతర
- రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి తరపున పట్టు వస్త్రాల సమర్పణ
- నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు







**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ప్రసిద్ధ శైవ క్షేత్రం,దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి మహాశివరాత్రి జాతర ప్రారంభం కానుంది. ఈనెల 27 వరకు నిర్వహించే జాతర ఉత్సవాలకు ఆలయ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు నిర్వహించే జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి సుమారు 4 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ చెరువులో తాత్కాలిక చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. శివరాత్రి పర్వదినం రోజున భక్తుల కోసం శివార్చన కార్యక్రమమును తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 800 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. జాతర మూడు రోజులు భక్తులకు ఉచితంగా ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించడంతో పాటు క్యూలైన్లో మజ్జిగ తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులకు దర్శనం త్వరగా జరిగే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు.ఇందుకోసం ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు

### మహా ప్రసాదం సిద్ధం..

స్వామివారి దర్శనానికి నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా మేరకు స్వామివారి లడ్డు,పులిహోర ను అధికారులు సిద్ధం చేస్తున్నారు.30 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు మరి కొంత మంది తాత్కాలిక ఉద్యోగులను నియమించుకొని ప్రసాదాన్ని సిద్ధం చేస్తున్నారు. ఐదు లక్షల లడ్డూలతో పాటు పులిహోరను అందుబాటులో ఉంచుతున్నారు. ఇందుకోసం 8 ప్రసాద కౌంటర్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు.

### నిఘా నీడలో.. మహాశివరాత్రి జాతర

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1500 మంది విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటికే ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసులకు బందోబస్తుపై దిశా నిర్దేశం చేశారు.ఏ మూలన ఏం జరిగినా తెలుసుకునే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఆలయ ప్రాంగణమంతా నిఘా నీడలో ఉంది ఇందుకోసం ఆలయ కళాభవంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయనున్నారు .

### ఎనిమిది వందల ఆర్టీసీ బస్సులు..

వివిధ సుధర ప్రాంతాల నుంచి రాజన్న దర్శనానికి వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఉండడానికి ఆర్టీసీ ఆధ్వర్యంలో 800 ఆర్టీసీ బస్సులను నడిపించనున్నారు. వీటితో పాటు తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయ పార్కింగ్ స్థలం వరకు భక్తుల కోసం ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నారు.

### మూడు రోజులు నిర్వహించే కార్యక్రమాలు..

నేటి రాత్రి 7 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వారిచే స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ, రాత్రి 7:30 నిమిషాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ, రాత్రి 9 గంటలకు నిశి పూజ అనంతరం భక్తుల సౌకర్యార్థం లఘు దర్శనం, కోడె మొక్కుబడి కొనసాగింపు జరుగుతుంది.26 న మహాశివరాత్రి పర్వదినం రోజున రాత్రి 11 గంటల నుండి 1:00 వరకు పూరజనులకు సర్వదర్శన సౌకర్యం కల్పించారు వారికి ఆధార్ కార్డు ఉంటేనే క్యూలైన్లోకి అనుమతించే విధంగా ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి 1.30 నిమిషాల నుండి 2.30 నిమిషాల వరకు దాతలు స్థానిక అధికారులకు మీడియా ప్రతినిధులకు దర్శనం,3.30 నిమిషముల నుండి 3:40 నిమిషాల వరకు ఆలయ శుద్ధి మంగళ వాయిద్యాలు,4:30 నుండి 6 గంటల వరకు ప్రాతకాల పూజ అనువంశిక అర్చకుల దర్శనం,సాయంత్రం ఆరు ఐదు నిమిషాలనుండి స్వామివారి కల్యాణ మండపంలో మహా లింగార్చన,రాత్రి 11:30 నిమిషాలకు లింగోద్భవ కాలం నందు మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, 27 న ఉదయం సుప్రభాతం, పాతకాల పూజ అనంతరం భక్తుల మొక్కుబడులు, ఆర్చిత సేవలు ప్రారంభమవుతాయని ఆలయ ఈవో తెలిపారు.

# కత్తులతో బెదిరించి దోపిడీ

- హుజురాబాద్‌లో దొంగల కలకలం
- 80 తులాల బంగారం, రూ.7 లక్షల నగదు అపహరణ



**హుజురాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** హుజరాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలో దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో చొరబడి కత్తులతో బెదిరించి సుమారు 80 తులాల బంగారం, 7లక్షల నగదు అపహరించికెళ్ళిన ఘటన కలకలం రేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలను ఇలా ఉన్నాయి. పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రాఘవరెడ్డి, అతని భార్య వినోదపై కత్తులతో దాడి చేశారు. కూతురి మెడపై కత్తులు పెట్టి బెదిరించి ఇంట్లోని బీరువాలో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు రూ.7 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల ఫోన్లను తీసుకెళ్లి బయటపడేశారు. విషయం తెలుసుకొని వచ్చిన రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు వచ్చి గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు, డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అదే ఇంటి పైన ఉండే అతని కొడుకు కోడలు ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించగా పైన ఎవరూ లేరు అంతలా అయితే వెళ్లి చూడండి అనే సరికి దొంగలు పైకి వెళ్లలేదని బాధితుడు రాఘవరెడ్డి తెలిపారు. దొంగలు వెళ్లిన వెంటనే మా కుమారులకు ఫోన్ చెయ్యగా 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సుమారు గంటపాటు దొంగలు ఇంట్లో ఉండి నానా బీభత్సం సృష్టించి పెద్దఎత్తున బంగారం నగదు ఎత్తుకొని వెళ్లడమే కాక ముగ్గురిపై కత్తులతో దాడి చేసి గాయపరచడం పట్టణంలో సంచలనంగా మారింది. అయితే రాఘవరెడ్డి కూతురు ఐదు రోజుల క్రితమే అమెరికా నుండి పుట్టింటికి రాగా ఆమె ఒంటిపై ఉన్న బంగారం, ఆమె వెంట తెచ్చుకున్న నగదును గుర్తించిన తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉండి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. దొంగలు ఇంటి వెనక నుండి ఇంట్లోకి చొరబడి నీళ్ల మోటర్ ను ఆన్ చేసి చుట్టుపక్కల నల్లాలు విప్పి పడుకున్న వారికి మెలుకువచ్చే విధంగా చేసి తలుపు తీసి చూసే క్రమంలో ఇంట్లోకి చొచ్చుకొని లోపలికి వెళ్లి ఈ చోరీకి పాల్పడడం చూస్తుంటే ఇదంతా ఒక పథకం ప్రకారం చేసినట్లుగా నిపుణులు భావిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ఇంటి ముందు నుండి నేరుగా రంగనాయకుల గుట్ట వైపు వెళ్లడం గమనిస్తే దొంగ పథకం ప్రకారమే దొంగతనం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## అప్పుల భారంతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**ముస్తాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** అప్పుల భారంతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్మ చేసుకున్న ఘటన ముస్తాబాద్ మండలం పోతుగల్ లో జరిగింది. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జేల్ల దేవయ్య 52 సం అనే రైతు తన ఎకరం పొలంతోపాటు మిగతా పొలం కౌలుకు చేస్తున్నాడు. అప్పులు ఎక్కువ అవడంతో, అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే పంట పండుతదో లేదా అని, ఆ రైతు పురుగుల మందు తాగి పొలం వద్ద ఆత్మకు చేసుకున్నాడు. మృతునికి భార్య పద్మ, కూతురు రేఖ, కొడుకు అజయ్ ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. మాజీ సర్పంచి తన్నీరు గౌతమ్ రావు మాట్లాడుతూ నిరుపేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

## గోదావరి స్నానానికి వచ్చి వ్యక్తి మృతి



**కాళేశ్వరం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గోదావరిలో స్నానానికి వచ్చి వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన పంజాల రామన్న(75) కుటుంబ సభ్యులతో పలుమార్లు కాళేశ్వరం పుణ్య స్థానానికి వెళ్దామని చెప్పాడని, తన ఆరోగ్యం బాగాలేనందున వారు నిరాకరించడంతో ఆ క్రమంలో 23.2.2025 రోజున ఉదయం ఇంట్లో వారికి చెప్పకుండా కాళేశ్వరం వచ్చాడు. గోదావరి నదిలో స్నానం చేయడానికి దిగిన అతను గోదావరిలో పడి చనిపోవడం జరిగింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు విషయం తెలిపారు. దాంతో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు తెలపగా వారి కుటుంబ సభ్యులు కాళేశ్వరం వచ్చి గోదారి నదిలో పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించి తదుపరి చర్య నిమిత్తము ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫీజు రీయంబర్స్ మెంట్, ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ బకాయిలు చెల్లించండి

- ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, పీఆర్‌సీ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారని గుర్తు చేశారు. గతేడాదిలో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని, ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతు న్నరని, వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనా లను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రయివేటు బస్సు దగ్ధం

- భయాందోళనల్లో ప్రయాణికులు
- తప్పిన పెను ప్రమాదం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** మిర్యాలగూడ ఘటన మరవకముందే సోమవారం మరో బస్సు ప్రమాదం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా వెనక టైరు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు పెట్టారు. ప్రమాద సమయంలో మొత్తం 40మంది ప్రయాణికులు ఉండగా.. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో బొలెరో, ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుడమోర్సు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి మురళి పని నిమిత్తం వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో అతన్ని ఢీకొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసి వేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసి వేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్- నిజామా బాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగను న్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యం లో మద్యం షాపులను మూసివేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరా బాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. అన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 19107 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందులో 17141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఓటరు గుర్తింపు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఓటరు అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో నేడు, రేపు అవగాహన కేంద్రాన్ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాల వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని ఇప్పటివరకు మొత్తం 38 లక్షల 6 వేల 830 రూపాయల నగదు, 3 లక్షల 3 వేల రూపాయల విలువ గల 827 లీటర్ల మద్యాన్ని, 5 వేల 750 రూపాల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలను , పిడీఎస్ బియ్యం, గుట్కా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, గంగ్రత్ రమేష్, హైదర్, మజార్, జగన్ మోహన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఇంటర్‌నెట్ సెంటర్ ఏర్పాటు

- మానుకోట జిల్లాలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభం

**మహబూబాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మాజీ సీఎం కేసీఆర్ వీరాభిమాని, దివ్యాంగుడైన చిర్రా సతీశ్ జిరాక్స్ సెంటర్‌ను ఎమ్మెల్సీ కవిత సోమవారం ప్రారంభించారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుడైన సతీశ్‌కు ఆర్థికంగా చేయూతనందించిన కవిత.. నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మాజీ ఎంపీ మలోత్ కవిత పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన ఉద్యమ కారుడు చిర్ర లింగన్న కుమారుడు సతీష్. సతీశ్‌కు చిన్నప్పటి నుంచి కేసీఆర్ అంటే ప్రాణం. 2001లో టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తగా ఉన్నాడు.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్



**హైదరాబాద్, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

## సింగరేణి గ్రాడ్యుయేట్లకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

**నస్పూర్, ఫిబ్రవరి 24, (జనంసాక్షి):** సింగరేణి గ్రాడ్యుయేట్లకు ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య,కార్యదర్శి అనిల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఉమ్మడి అదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవడానికి సింగరేణి సంస్థలో పనిచేసే గ్రాడ్యుయేట్లు అధికంగా ఉన్నారని పేర్కొన్నారు.సింగరేణి ఉద్యోగులకు పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికలకు సెలవు ఇచ్చినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే రోజు సెలవు ప్రకటించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

## 32 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 24(జనం సాక్షి):** అక్రమంగా నిలువ ఉంచిన 32 క్వింటాల్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని టేకులకుంట తండా గ్రామ శివారు బొగ్గుల తండాలో మాలోతు వాగ్యకు చెందిన రేకుల షెడ్డులో సుమారు రూ. 80 వేల విలువ చేసే 32 క్వింటాల్ల రేషన్ బియ్యాన్ని నెక్కొండకు చెందిన మహమ్మద్ పాషా అక్రమంగా నిలువ చేశాడన్నారు. ఆ బియ్యాన్ని సోమవారం పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25 ఫిబ్రవరి 2025
తెలంగాణ

# 'బ్రిక్స్' మీద 'ట్రంప్' దాదాగిరి!



రెండోసారి అమెరికాకు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత మొత్తం ప్రపంచాన్ని ఆయన గుప్పెట్లో తీసుకోవాలని బెదిరింపులు మొదలుపెట్టారు. ' బ్రిక్స్ 'దేశాలకు ఆయన ముందు టారిఫ్లు పెంచుతూ బెదిరించారు. ఇప్పుడు మరోసారి డాలర్ విధ్వంసం గురించి మాట్లాడితే 150 శాతం టారిఫ్ పెంచుతాను అని బెదిరిస్తున్నారు. బ్రిక్స్ దేశాలు ఒకప్పుడు అంటే 2023లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రతిపాదన ఒకటి తీసుకొని వచ్చారు, డాలర్ కు బదులుగా బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీ లావాదేవీలు చేస్తే బాగుంటుందని ఒక సమావేశం లో పేర్కొన్నారు. ఆ తర్వాత బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరిగింది.తర్వాత ఆ టాక్ లేదు.భారతదేశంతో పాటు చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్ట ,ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్ సభ్య దేశాలు బ్రిక్స్ లో ఉన్నాయి.భారతదేశంకు అమెరికా2024 ఎన్నికల్లో 182 కోట్లు ఇచ్చింది అంటాడు, ఒకేసారి ఎవరినో గెలిపించడం కోసం, అంటాడు, మరోసారి ఓటర్లను పెంచడానికి అంటాడు! మొత్తంగా అవమానించే మాటలే ఉంటున్నాయి.

### డాలర్ స్థానంలో బ్రిక్స్ కరెన్సీ!

బ్రిక్స్ దేశాలు డాలర్ స్థానంలో తమ కరెన్సీని తీసుకువచ్చే ఎలాంటి ప్రతిపాదననైనా సహించే లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా స్పష్టం చేశారు. ఇప్పటికే ఆయన అమెరికాలో అక్రమంగా ప్రవేశించి ఉంటున్న వారిని గుర్తించి కాళ్లకు చేతులకు బేడీలు, గొలుసులు వేసి వారివారి దేశాలకు పంపిస్తున్నారు. మన ఇండియన్స్ పరిస్థితి కూడా కడుదీనంగా ఉంది. 20,000 మందికి పైగా గుర్తించిన వారిని ఇదే పద్ధతిలో అవమానకరంగా అమెరికా నుంచి ఇండియా కు వాపస్ పంపిస్తున్నారు. అయినప్పటికీ మన విదేశాంగ మంత్రి అయినా, ప్రధానమంత్రి అయిన, ఈ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మొత్తానికి మొత్తంగా అమెరికాలో ఉద్యోగం కోసం, చదువుకు వెళ్లిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మొత్తం అటు ఇజ్రాయిల్-గాజా యుద్ధం ను ఆపించి ఆయన ఘనకార్యం చేసినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. అయితే షరతుల ప్రకారం హమాస్, ఇజ్రాయిల్ వద్ద ఉన్న బందీలను పరస్పరం విడుదల చేస్తున్నటువంటి సందర్భంలో అమాస్ ముగ్గురిని శవాలుగా అప్పజెప్పడం ఇప్పుడు పరిస్థితి మొదటికి వచ్చినట్లు అయింది. వారి మరణానికి ఇజ్రాయిల్ కారణ మని, వారి దాడిలోనే వారు మరణించారని, హమాస్ పేర్కొంటుం ది. దీని తెల్లవారు ఇద్దరు పాలస్తీనా కు చెందిన ఇద్దరు 12,13, ఏండ్ల బాలబాలికలకు, వెస్ట్ బ్యాంక్లో ఇజ్రాయిల్ సైనికులు వీపులో కాల్చి చంపుతారు. మరుసటి రోజు హమాస్ ఓ నలుగురు ఇజ్రాయిల్ బందీలను విడుదల చేస్తుంది.ఏది ఏమైనా పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది. ఇజ్రాయిల్ను నమ్మే పరిస్థితి లేదు. ఒకవైపు మొత్తం గాజాను ఖాళీ చేయించి అక్కడ ఆక్రమణ చేయాల ని ట్రంపు భావిస్తున్నాడు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధిం చి కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇంకా భీకరముగా దాడులు కొనసాగుతు న్నాయి. మొత్తంగా ట్రంపు రెండోసారి దేశాధ్యక్షుడు అయిన తర్వాత ఆయనలో చాలా మార్పు వచ్చింది. అయన లో పగ సాధింపు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. భారతదేశం, అమెరికాకు మధ్యన ప్రతి ఏడాది దాదాపు 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీల తో రెవెన్యూ వస్తుంది. ఇప్పుడు ఏకా ఎకిన టారిఫ్లని పెంచడం వల్ల లాభాలలో కూడా తేడాలు రాక తప్పదు. ఎగుమతి, దిగుమతుల పరిస్థితి కొంత గందరగోళం అయ్యే పరిస్థితి ఉంది. దీనిపై స్పష్టమైనటువంటి డైలాగ్ లేదు. భవిష్యత్తులో ఉంటుందా, ఉండదా, అనేది కూడా తెలియదు. మన దేశంలో ఉత్పత్తి ఉత్పాదక రంగం చాలావరకు దెబ్బ తిన్నది. తిరిగి ఆ రంగం ని బలోపేతం చేయాల్సినటువంటి అవసరం ఉంది. మన దేశంలోని వనరులను ఉపయోగంలోకి తీసుకొని రావలసినటువంటి అవసరం ఉంది. చాలా రకాల మినరల్స్ మన దేశంలో ఉన్నాయి. బయటకు ఎక్కడికి వెళ్లకుండానే మనం ఇక్కడనే ఉత్పత్తి చేస్తూ మనకు ఉపయోగించుకోవడమే కాకుండా ఇతర దేశాలకు కూడా మనం సరఫరా చేసే పరిస్థితి ఉంది. తద్వారా మనం రెవెన్యూను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటిదాకా లక్షల కోట్లలో డాలర్లను కొనుగోలు చేయడం, అమ్మడం మన కరెన్సీని కొంత పెంచుకోవడం లాంటివి జరుగుతూ వస్తున్నాయి. భవిష్యత్తులో' బ్రిక్స్' దేశాలన్నింటికీ కూడా అమెరికా విధానాల కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు బోలెడు కనిపిస్తున్నాయి. బ్రిక్స్ కరెన్సీని అమెరికా అంగీకరించే పరిస్థితి కనబడడం లేదు.

### డాలర్కు విఘాతం కలిగితే!

డాలర్ కు కొంత విగాథం కలిగిన అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఊరుకునేటట్టు కనబడుట లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో డాలర్కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు తమ కరెన్సీని అంతర్జాతీయ స్థాయిలో చలామణి చేసే పరిస్థితి కనబడడం లేదు. ఇలాంటి నిర్ణయం ఏదైనా బ్రిక్స్ ఐక్యంగా తీసుకోవాల్సినటువంటి అవసరం ఉంటుంది. నిర్ణయం తర్వాత అందుకు ఎదురయ్యే పరిణామాలను కూడా కలిసికట్టుగా చవిచూడాల్సి వస్తుంది. ఏది ఏమైనా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అహంకారం ను దెబ్బతీయాలంటే బ్రిక్స్ దేశాలు కలిసికట్టుగా గట్టి నిర్ణయంతో ముందుకు సాగాల్సిన పరిస్థితి ఉంది. ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి నిజానికి ఏ మాత్రం ఆరోగ్యకరంగా లేదు. ఎక్కడికక్కడ అమెరికా మార్కెట్ ను సైతం ఆక్రమించుకునేటువంటి, శాసించే, పరిస్థితిని తీసుకునివస్తున్నది. దీనిపై కచ్చితంగా ఒక సమావేశం జరగాలి.ఒక నిర్ణయం జరగాలి. బ్రిక్స్ దేశాలకు ఉపశమనం లభించ లేని పక్షంలో పదేపదే అమెరికా బెదిరింపులను భరించాల్సినటువంటి పరిస్థితి భారత్ కు కూడా తప్పే పరిస్థితి లేదు.... ప్రతీ రోజూ భారత్ ను టారిఫ్ కు సంబంధించి, నెగెటివ్ గా మాట్లాడుతూనే, ఉన్నాడు!ఇప్పటిదాకా అయన రెండోసారి ప్రమాణం చేసిన నాటినుంచి 17 సార్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏదో ఒకటి అంటూనే ఉన్నాడు ! 18 మిలియన్ డాలర్స్ ఇండియా కు ఎందుకు హెల్ప్ చేయాలి , అంటూ మాట్లాడుతాడు! ఏదో రకంగా ఇండియా పై ఒత్తిడి తీసుకుని రావడం అయితే కాదు కదా ? బ్రిక్స్ నుంచి బయటికి ఇండియా రావాలనే ఒత్తిడే అనిపిస్తున్నది!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

ఒక దేశం వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించాలంటే ఆ దేశంలో అమలవుతున్న విద్యారంగం పైననే అది ఆధారపడి ఉంటుంది. ప్రకృతి వనరులు ఉన్న దేశం కూడా ఆ సంపదను తప్పుకుంటూ పోతే అది కూడా క్రమంగా పేదరికానికి చేరువవుతుంది.కానీ ఏ దేశంలోనైతే విద్యారంగం పటిష్టంగా ఉంటుందో దానిని అభివృద్ధి నుంచి దూరం చేయలేము.



# స్కూలంటే ఎలా ఉండాలి


మన తరువాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు కూడా అక్కడి పేదరికం పోగొట్టుకోవడానికి దార్శనిక దృష్టితో విద్యారంగాన్ని దినిని బట్టి దేశాభివృద్ధికి విద్యారంగం అనేది చోదక శక్తిలాంటిది అని అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో మన దగ్గర మూడంచెల విద్యా వ్యవస్థ ఉంది. ప్రధానంగా ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత విద్య. రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పినట్లు ఉదయం రాబోయే మధ్యాహ్నాం సూచించినట్లుగా పాఠశాల విద్య ఉన్నత విద్యను సూచిస్తుంది. ఇటీవల వెలువడిన అసర్ నివేదిక ప్రకారం ఎనిమిదవ తరగతి విద్యార్థులలో 56.4 శాతం మంది కనీసం రెండవ తరగతి పుస్తకాలు కూడా చదవలేక పోతున్నారని వెల్లడించింది. అలాగే ప్రైవేట్ రంగంలో చదివే విద్యార్థుల సంఖ్య పెరగడం ప్రభుత్వ రంగంలో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గడం కూడా ఇటీవల ఆందోళన కలిగిస్తుంది. ఈ పరిస్థితులలో ప్రముఖ విద్యావేత్త జాన్ హోల్ట్ రచించిన అండర్ అచివింగ్ స్కూల్ను భవాని దేవినేని స్కూల్ అంటే ఎలా ఉండాలి పేరున తెలుగులో వెలువరించారు. నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ తరఫున ప్రచురించిన ఈ గ్రంథంలో 168 పుటలు కలిగి 15 శీర్షికలలో రాసిన వ్యాసాలు ఉన్నాయి. ఇవన్నీ అందులో కీలక పాత్ర వహించే విద్యను, విద్యార్థిని, ఉపాధ్యాయుని, సమాజాన్ని కేంద్రంగా తీసుకొని రాసినవే కావడం గమనార్హం.

నిజమైన నేర్చుకోవడం అనే వ్యాసంలో పిల్లల ఉద్దేశాల గురించి రాస్తూ పరిసరాలలో ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, వారంతట వారిలో గొప్ప అభివృద్ధిని సాధించటం, పని సంపాదించడానికి పనికల్పించే మార్గం చూపటం అన్నవి లక్ష్యాలుగా ఉంటాయన్నాడు. అలాగే పాఠశాలల నుంచి సమాజం ఏ ఏ అంశాలను గురించి ఆశిస్తున్నదో వివరిస్తూ సంస్కృతి సంప్రదాయాలను తర్వాతి తరానికి అందించడం, పరిసర ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం పెంపొందించడం, పిల్లలు భవిష్యత్తు జీవనాన్ని కొనసాగించటానికి చేసే పనుల్లో విజేతలుగా నిలవడానికి అవసరమైన నైపుణ్యాలు అందించటం అని పేర్కొన్నారు. ఇవి ఏ పాఠశాలకైనా విద్యార్థి కైనా సమాజానికైనా వర్తించేవే కావడం విశేషం. భాషను గురించి చెప్తూ నిర్ణయాత్మకమైన విషయాలను వెంటనే వ్యక్తం చేయడానికి అది తోడ్పడుతుందంటూ బరువుగా ఉండే వస్తువు తేలికగా ఉండే వస్తువు కంటే ముందుగా కిందపడుతుంది అనే భావన వ్యక్తం చేయడానికి భాష తోడ్పడుతుందన్నారు. పిల్లలను అప్పుడప్పుడైనా తరగతి గదుల నుంచి బయటకు తీసుకొని వచ్చి స్వయంగా నేర్చుకునేలా ప్రోత్సహించాలి. ఉదాహరణకు మన పరిసరాలలో ఉన్న పోస్ట్ ఆఫీస్, వైద్యశాల, బ్యాంకు, పంచాయతీ కార్యాలయం, చారిత్రక ప్రదేశాలు మొదలైన వాటిని మనం విద్యార్థులకు చూపించినప్పుడు వారి అభ్యసన ప్రక్రియ ఆసక్తిగా కొనసాగుతుంది. విద్యార్థి ఉపాధ్యాయుని మధ్య నిజాయితీతో కూడి నమ్మకం ఉన్నప్పుడే ఆసక్తి, ఆత్మ గౌరవం, పోటీ తత్వం, విలువలు, నేర్చుకుంటాడన్నారు. దురదృష్టవశాత్తు రాను రాను విద్యార్థులలో ఈనాడు వత్తిడి పెరిగింది. తల్లిదండ్రుల లక్ష్యాల సాధన, సంపాదన, పేరు ప్రతిష్టలను కాపాడడంలో ఎక్కడ విఫలమవుతామోనని పిల్లలు ఆందోళన చెందుతూ మానసిక వత్తిడికి గురవుతున్నారు. అలాగే ర్యాంకుల వేటలో పడిన విద్యాసంస్థలు విద్యార్థులను రేసుగుర్రాలుగా భావిస్తున్న సంగతి మన అందరికీ తెలిసిందే. కాబట్టి స్కూళ్లు విద్యార్థుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హరించే జైళ్లు కారాదన్నాడు. విద్యార్థులు తమ సొంత భాషలో ప్రభావశీలంగా రాసేటట్టు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా జ్ఞానం అనేది నిరంతరం పెంచుకోవలసిన విషయం. నిరంతరం దానిలో కొంత భాగానికి ఎప్పటికప్పుడు కాలం చెల్లిపోతూనే ఉంటుంది. కొత్త విషయాలు వచ్చి చేరుతూనే ఉంటాయి. ఇది మన జీవన పర్యంతం జరుగుతున్న నిరంతర ప్రక్రియ అంటాడు. ఇలా విద్యారంగానికి సంబంధించిన మౌలిక అంశాలు ఎన్నింటినో జాన్ హోల్ట్ ఈ గ్రంథంలో కూలంకషంగా చర్చించాడు. ఈ పుస్తకం ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రులకు, యాజమాన్యాలకు, విద్యాభిమానులకు ఉపయుక్తమైన గ్రంథం.



డాక్టర్ శంకరమంచి
శ్యాంప్రసాద్
99 891 48 305

# చక్కనైన కవిత్వానికి 'ఇంకేం కావాలి''




సాదే సురేష్ తెలుగు సాహిత్య ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించిన కవి. అతని కవితలు సామాజిక వ్యంగ్యం, తాత్విక చింతన, జీవిత సూక్ష్మగ్రహణతతో పాటు స్వేచ్ఛా ప్రేమను స్పందించే శైలిలో రచనలు చేస్తున్నారు. ప్రతి కవితలోనూ ఒక "ప్రశ్నించే తత్వం మరియు ఆలోచన శైలిని" "సమాజాన్ని అద్దంపట్టే అద్భుతమైన దృష్టితో కవిత్వాన్ని అందించారు. సామాజిక వ్యంగ్యని తెలియజేస్తూ, టీచర్-ఎత్తితే బెత్తం/పోతుంది భత్యం. భార్య-తెస్తుంది కట్నం/అమ్మను వదిలి రమ్మంటుంది పట్నం. హీరోయిన్-కట్టదు చీర/కట్టినా ఉల్లిపొర. రైతు-పండించేది వరి/అది చేసిన అప్పుకు సరి. చెట్టు-నగరీకరణ పెరిగింది ఒక మెట్టు/కనుమరుగు అయింది చెట్టు. పెంపకం-కూతురు ఇంట్లో మిక్సీ/కొడుకు గాలిలో వేలాడే ఫ్లెక్సీ. షాంపు-అమ్మ మీద ఒట్టు/ఊడ గోడుతుంది జుట్టు. దార్శనికత-ఫిలాసఫీ ఉండాలి ఒంట్లో/ఫిజిక్స్ ఉండాలి మన కంట్లో. సంస్కృతి-చైనా అమ్మానాన్నది వన్ సంస్కృతి/అమెరికా విద్యార్థిది గన్ సంస్కృతి. ఫ్యామిలీ ప్యాక్-ముందు పొట్ట/ వెనక తట్ట. ప్రవక్త-ఇజాలు మాట్లాడితే వక్త/నిజాలు మాట్లాడితే ప్రవక్త. బతుకు చిత్రం-వేసవికాలం విద్యుత్ కోత/వర్షాకాలం వీధులన్నీ రోత. చారిత్రక సత్యం-హిట్లర్ ఆయనకి పెళ్లి అంటే భయం/మన పెళ్ళాలకంటే ఆయనే నయం. అల్లుడు-కర్మ. బిడ్డని ఇవ్వాలి/కాపురానికి బెడ్ ను ఇవ్వాలి. కులదేవత-బ్రాహ్మణులకు పప్పు/దళితులకు డప్పు. అతిధి మర్యాద-పళ్లెంలో అన్నం/పాన్ తో సున్నం.సురేష్ కవిత్వం యొక్క ప్రధాన అంశాల్లో సామాజిక అంశాలను సున్నితమైన హాస్య వ్యాఖ్యానాలతో సంకుచిత భావనలను ఎత్తిచూపుతూ, వాటిని వ్యంగ్యం ద్వారా విమర్శిస్తాడు. తాత్వికత మరియు జీవిత సత్యాలు: నేను జైనుడినే/నాలో నగ్నత్వం చీకటి పడితే వచ్చింది కాదు/చీకటి తొలగితే వచ్చింది. నేను బుద్ధుడిని/రుద్దితే వచ్చింది కాదు/ప్రకృతిని హత్తుకుంటే వచ్చింది. రాకెట్ ముందుకు పోతుంది/అన్ని తగిలించుకుంటూ పోతే కాదు/అన్నింటినీ వదిలించుకుంటూ పోతే. మా అమ్మాయి యు.కే.జీ. చదువుతుంది/నేను యూనివర్స్ ని చదువుతున్నాను. కాగితం ఎంతైనా సృష్టించొచ్చు/మూలం అయిన చెట్టును పుట్టించండి/చెట్టుతో చుట్టరికం చేయండి.సురేష్ కవితల్లో తాత్విక ప్రశ్నలు సున్నితమైన పదాలతో మలచబడి ఉంన్నాయి. జీవితం యొక్క అస్తిత్వాన్ని, మానవుని అన్వేషణను, రాకెట్ ముందుకు పోతుంది అన్ని తగిలించుకుంటూ పోతే కాదు అన్నింటిని వదిలించుకుంటూ పోతే అనే మాటల్లో జీవితానుభవాలను తాత్వికంగా వివరిస్తాడు. అతని భాషా సౌకర్యంగా చాలా సులువుగా లోతైన అర్థాలను చెప్పగల సమర్థత కనిపిస్తుంది. స్వేచ్ఛా ప్రేమ మరియు అన్వేషణ: నా అక్షరానికి ఆల్కహాల్ మత్తు లేదు/అక్షరాల గమ్మత్తు తప్ప/ఇంకేం కావాలి?. అక్షరం/దమ్మున్న పదం/దమ్మ పదం. నా అక్షరానికి/ఏ మతం లేదు/ఏ మత్తు లేదు/మరణం లేదు. ఇంకేం కావాలి?. నా అక్షరానికి/జ్ఞానపీఠ్ అవసరం లేదు/అనంతంలో కలిసే జ్ఞానం ఉంది. అంటూ."ఇంకా ఏదో కావాలి... స్వేచ్ఛ విహారం" అనే ఆకాంక్ష అతని కవితల్లో పునరావృతమవుతుంది. మానవుడి అంతరంగంలోని అసంతృప్తి, స్వాతంత్ర్యం కోసం తపించడాన్ని సురేష్ సృజనాత్మకంగా వ్యక్తపరుస్తాడు. ఈ అంశం ఆధునిక మానవుడి మానసిక సంఘర్షణను ప్రతిబింబిస్తుంది. వ్యంగ్యం మరియు ఆనందమయ భాష: ఫిలింలో ఏముంది/అంతా ఫీలింగ్ లోనే ఉంది. చెరుకు రసంలో ఏముంది/చక్కని రసాయనం నీలో ఉంది. నాది కవిత్వం కాదు/వాస్తవ జీవన చిత్రం. నా వాక్యం వ్యాయామం నేర్చుకుంది/అటు తిప్పి ఇటు తిప్పి/కూర్చోబెడుతుంది/కావలసిన మనశ్శాంతి తెస్తుంది. నా అక్షరానికి ఆల్కహాల్ మత్తు లేదు/అక్షరాల గమ్మత్తు తప్ప. నాకు జాబ్ ఉంది/కానీ తృప్తి పడనిజేబు వుంది/ఇంకా ఏదో కావాలి. ప్రచారానికి ఫ్లెక్సీ ఉంది/పచ్చడికి మిక్సీ ఉంది/ఇంకా ఏదో కావాలి. డిక్షనరి ఉంది/డాక్టరేట్ ఉంది/ఇంకా ఏదో కావాలి. సురేష్ కవిత్వంలో హాస్యం ఉంది తత్వం ఉంది అన్నిటికి మించి వ్యంగ్య శైలిలో ఇమిడి ఉంది.

భాషా సౌందర్యం:సున్నితమైన పదాల ఎంపిక, ప్రవాహంతో కూడిన అందమైన పదాల వరవడి అతని కవితలకు సహజత్వాన్ని ఇచ్చాయి. సాధారణ జనజీవితంలోని భాషను కావ్యమయంగా మలచడంలో సురేష్ నిష్ణాద్ధుడు.సాదే సురేష్ కవిత్వం సమాజాన్ని మార్చే సాహసాన్ని, జీవితాన్ని లోతుగా అర్థం చేసుకునే తత్వబోధన కనిపిస్తుంది. అతని వ్యంగ్యం కేవలం విమర్శ కాదు, సామాజిక మార్పు కోసం ఒక సాధనం. "కవిత్వం అనేది మనుషుల మనసుల్లో మార్పు తీసుకురావడానికి ఒక సాధనం" అనే నమ్మకంతో అతని రచనలు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నాయి. పొదుపు జీవితానికే కాదు కవిత్వానికి కూడా ఆనందాన్ని విలువను సమ కూర్చుందని,భాషా పరమైన అబినివేషాన్ని, అది వ్యక్తి నైపుణ్యాన్ని మరింత సాధన చేస్తూ సాదే సురేష్ శక్తివంతమైన కవిగా రాణిస్తున్నాడు. సమకాలిన తెలుగు కవిత్వంలోకి బుల్లెట్ల దూసు వస్తున్న సాదే సురేష్ కు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కోయి కోటేశ్వరరావు తన ముందుమాటతో సాదర స్వాగతం చెప్పారు. సాదేసురేష్ కవిత్వం నిత్య నూతన చైతన్య పతాకం.




పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

### తీరం చేరని పడవలు

మాఫీ తిప్పలు
కొత్త చెప్పులు కొనాలి
పాపం రైతులు
వ్యయారి భామ
రోగాల పెద్ద భూతం
మందుల మంత్రం
అప్పుల నది
పడవ నడవాలి
ముందుంది సుడి
రాక్షస క్రీడ
చెరువుల కబ్జాలు
హైడ్రా దూకుడు
జ్వరాల భయం
పాలకుల అభయం
నవ్వింది నిజం

రేడియమ్
9291527757




# సంపదను చెరబట్టడమే సామ్రాజ్యవాద (కగార్) యుద్ధం

రాచరిక వ్యవస్థలో రాజులు, రాజ్యాలను ఆక్రమించడంతో పాటు ఆ రాజ్యంలో ఉన్న సంపదను వశపరచుకోవడం అదే విధంగా మన దేశాన్ని కొలంబస్ కనుగొన్న తరువాత వలస వాదులుగా వచ్చిన బ్రిటీష్ సామ్రాజ్యవాదులు 200 ఏళ్ళు మన దేశాన్ని పరిపాలించి మన దేశంలోని సహజ వనరులను యదేచ్చగా దోపిడి చేయడం కొనసాగింది. 1947లో స్వతంత్రం ప్రకటించిన ప్పటికి అప్పటికే ఉన్న బహుళజాతి కంపెనీల పెత్తనం ప్రపంచ బ్యాంకు ఏర్పడ్డ తరువాత ప్రత్యక్ష పరోక్ష ప్రమేయాలతో మన లాంటి మూడవ ప్రపంచ దేశాల్లో కార్పొరేట్ దోపిడి యదేచ్చగా కొనసాగుతూ వస్తున్నది. దేశంలో ఉన్నటువంటి స్థానిక ప్రాంతీయ జాతీయ పార్టీలు సైతం బహుళజాతి కార్పొరేట్ల గుప్పిట్లోకి వెళ్లిపోయి దేశంలోని సహజ సంపదను అప్పగించడానికి సిద్ధపడి ఉన్నాయి. ఆనాటి నుండే పాలక వర్గాలేమో కార్పొరేట్లకు అను కూలంగా మారి ప్రజల్ని పరాయివాళ్ళుగా వాదిస్తూ సొంత ప్రజలపైనే యుద్ధం ప్రకటిస్తున్న స్థితి 2000ల దశాబ్దం నుండి ప్రారంభమైంది. దాని పర్యవసానమే 2005లో ప్రారంభమైన నిల్వచడం హత్యాకాండ 2019లో ఆపరేషన్ గ్రీన్మాంట్, 2024లో ఆపరేషన్ కగార్. ఇవన్నీ దేశంలోని సంపదను కబలించానికి భారత పాలకవర్గాలతో కలిసి భారత ప్రజలపై చేస్తున్న సామ్రాజ్యవాద యుద్ధంగా ప్రజలందరూ భావించి ఈ యుద్ధాలకు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధం కావాలని పౌరహక్కుల సంఘం పిలుపునిస్తుంది. ఈ సంపద కోసమే బహుళజాతి కంపెనీలు కార్పొరేట్లు యుద్ధంలో కూడా చొరబడి ఉన్నాయి.

ముఖ్యంగా చత్తీస్ ఘడ్ ఈ ఖనిజ సంపద అనంతం, చత్తీస్ ఘడ్ లో28 రకాల ప్రధాన ఖనిజాలు ఉండడమే కాదు. అందులో వజ్రాలు 1.30 మిలియన్ టన్నులు ఉన్నాయి. టిన్-1వ స్థానం, ఇనుప రజను - 4వ స్థానం, కోల్ (బొగ్గు)- 2వ స్థానం, సున్నపు రాయి - 5వ స్థానం, డోలమైట్- 2వ స్థానం, బాక్సైట్- 3వ స్థానం, అలాగే మొత్తం దేశంలోని ఖనిజ సంపద -ఛత్తీస్ ఘడ్లోని ఖనిజ సంపద ఈ క్రింది స్థాయిలో ఉన్నాయి. ఖనిజం పేరు: మిలియన్ చత్తీస్ఘడ్: ఇనుప రజను 2781 (18.67%), 5 2 41442 (18.67%), 35 148 (4.50%), 9038 (5.15%), 148 (450%), 5 26 (2027%), 65 1.5 32.62 (37.69%), 100 3 (4.41%), 20 1.30 (28.00%), మెటల్ 11449 (14.27%), కోరండమ్ 25, వీటితోపాటు తగరం, అభ్రకం, కించర్నైట్ లాంటి ఖనిజ సంపద ఉంది. ఈ అటవీ సంపదను 1968 నుంచే జపాన్ బైలదిల్లా కంపెనీ ముఖ్యంగా ఇనుప రజనును తరలించుకుపోతూనే ఉంది. అప్పట్నించే మొదలైన ఖనిజాల దోపిడీ ఇప్పుడు విశ్వరూపం దాల్చింది. బహిరంగమైంది. టాటా ఫోస్కో ఎస్సార్ జిందాల్, రియో టింటో, బిహెచ్చి, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ లాంటి సామ్రాజ్యవాద దేశాలకు చెందిన కార్పోరేట్ సంస్థలకు భారతదేశం ఈ ఆపారమైన ఖనిజసంపదని దోచుకొమ్మని 70 నుంచి 90,000 బిలియన్ కోట్లకు అమ్మేసింది. అమ్మేసాక అమ్మకందారు. స్థలాన్ని ఖాళీచేసి కొనుగోలుదారుకు ఇవ్వాల్సిన దానికి సంబంధించిన 100 ఎంఒయులపై (పరస్పర అంగీకార పత్రాలు) భారతదేశం సంతకాలు చేసేసింది. దాని ఫలితమే చత్తీస్ఘడ్లో టాటా స్టీల్ కంపెనీ 10,000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది - చర్ల గ్రామంలో కిలోమీటర్ల దూరాన పెరిగిన కలప బడవిని వరికి కాగితపు పరిశ్రమా వెలిసింది. 2001 సం. నుండి కేంద్ర ప్రభుత్వం అనేక ఉక్కు- స్టీలు కరెంట్ ప్లాంట్స్ 2010 కల్లా పూర్తి చేసే ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసింది.

100 ఎంఒయుఎస్ మొత్తం పెట్టుబడే 3.26 ట్రిలియన్లు ఉంటుంది. ఇంకొన్ని ఎంఒయుల పత్రాలు సంతకాలకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఈ సామ్రాజ్యవాద దేశాల కంపెనీలు పెడుతున్న




ఆదీవాసీలపైన సల్వాజుడుం ఇతర కిరాతక మిలిటరీ సైన్యాల రూపంలో గ్రీన్ హంట్గా మారింది. నేడు 2024 ఆపరేషన్ కగార్ హత్యాకాండలో 400 మంది ఆదివాసులు హత్య గావించారు. ఇప్పటికి ఈ హత్యల కోసం 630 క్యాంపులు, 7 లక్షల బలగాలు దండకారణ్యాన్ని చుట్టుముట్టి ఉన్నాయి.

దేశానికే మూలవాసులైన ఆదివాసీలను ప్రజాస్వామ్యబద్ధంగా పాలించాల్సిన ప్రభుత్వాలు, 2005 నుండి ఆదివాసీలను సాల్వా జుడుం పేరుతో హత్యాకాండ 2009 నుంచి ఆపరేషన్ గ్రీన్ పాంట్, 2017 నుంచి ఆపరేషన్ సమాధాన్లతో అమానుషంగా వేటాడి హత్యచేస్తున్నాయి. ఇల్, ఇంగెల్, జమీన్లపై ఆదివాసులకే హక్కని 1997 సమతా స్వచ్ఛంద సంస్థ వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పులో కూడా అడవిపై హక్కు ఆదివాసీలదే అని స్పష్టం చేసింది. అడవిలోని కోట్లాది విలువైన సహజ సంపదను కొల్లగొట్టడానికి, అడవిని విధ్వంసం చేయడానికి సిద్ధమైన పెట్టుబడి దారులు, సామ్రాజ్యవాదులవైపే ప్రభుత్వాలు మద్దత్తుగా నిలబడి ఆదివాసీలపై యుద్ధం ప్రకటించాయి. చత్తీస్ ఘడ్ రాష్ట్రం కోర్బా జిల్లాలోని వాసవ్ దట్టమైన అడవుల ప్రాంతాన్ని 23 బొగ్గు బ్లాకుల ను ఆదానికి కేటాయించడం జరిగింది. దానికి వ్యతిరేకంగా దీర్ఘకాలంగా ఉద్యమాలు సాగుతున్నాయి. ప్రభుత్వం 'పెట్టుబడి' దారుల స్వార్థ ప్రయోజనాల కోసం ఆదివాసులపై వేటను గ్రీన్ హంట్ రూపంలో 2009లో ప్రకటించింది. గ్రీనెంట్ ఆపరేషన్ ఒకటవ దశ, రెండవ దశలలో వేలల్లో సాయుధ బలగాలను దించి ఊర్లను దిగ్బంధనం చేసి వందల్లో హత్యలు చేసి లక్షల్లో ఆదివాసులను విస్తాపనకు గురి చేశారు. అయినప్పటికి అడవిపై హక్కు ఆదివాసీలదే అంటూ ఆదివాసీ ఉద్యమం మరింత బలంగా కొనసాగుతున్నది. దాదాపు 2. దశాబ్దాలుగా ఐరగని అమానవీయ దాడి లేదంటే అతిశయోక్తి కాదు. సామ్రాజ్యవాదుల వైపు భారత సైన్యం ఒక వైపు, సమస్త ఆదివాసీలు మరొకవైపుగా ప్రభుత్వమే ఒక యుద్ధ పరిస్థితిని సృష్టిస్తున్నది. ప్రభుత్వం ఆదివాసీలను హత్య చేసైనా సరే, సామ్రాజ్య వాదులకు దేశ సహజ సంపదలను అందించాలనే ప్రజా వ్యతిరేక విధానమే మన సైన్యం మన దేశ ఆదివాసీలను వెంటాడి చంపుతున్నది. అందులో భాగమే చత్తీస్ ఘడ్లో ఆదివాసీలపై యుద్ధ హెలికాప్టర్ల దాడి.

ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ యుద్ధ హెలికాప్టర్ల దాడులు

2023 జనవరి 11న ఉదయం 11 గం.లకు ప్రారంభమైన వైమానిక, డ్రోన్ హెలికాప్టర్ దాడిలో గ్రేహౌండ్స్ బలగాలు సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొని చత్తీస్ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం, పామేడు ప్రాంతాలలోని మల్కన్ గూడ, మిట్టగూడ, బొట్టెతంగ్, సికిలేర్, మాద్రాదులాడె, కన్నెమార్క, పొట్టిమాగం, బొత్తలంక, రాసపల్లి, ఎర్రపాడు గ్రామాలపై దాడి చేసి కొట్టం వంగి అనే ఆదివాసీ మహిళను హత్య చేశారు. 2023 ఏప్రిల్ 7న మరొకసారి ఉదయం 6 గం.టకు యుద్ధ హెలికాప్టర్లతో దాడి చేశారు. ఈ దాడిలో జబ్బగట్ట, మీనగట్ట, కవరుగట్ట, భట్టిగూడ పై యుద్ధ హెలికాప్టర్ల దాడిలో ఒక ఆదివాసి యువకుడు గాయపడ్డాడు. గతంలో కూడా 2021 ఏప్రిల్ 29న డ్రోన్లతో బాంబుదాడులు బొట్టులంక, పాలెగూడెం గ్రామాలపై చేసారు. ఎవరూ గాయపడలేదు. మరొకసారి 2022 ఏప్రిల్ 14, 15 అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో 50 డ్రోన్లతో అనేక బాంబులను జారవిడిచారు. అందులో కొట్టాం, రాసం, ఎర్రం సాకిలేష్, మడుస, దూలేడ్, కన్నెమార్క, పాటిమాగం, బొట్టెం గ్రామాలపై బాంబు దాడులు నిర్వహించింది. ఎవరూ మరణించలేదు. దీనిపై ఏప్రిల్ 19న 30 ప్రజా సంఘాలు, మేధావులు, హక్కుల సంఘాలు కలిసి ఒక నివేదికను బహిర్గతం చేశారు. ప్రజలపై యుద్ధం ఆపివేయాలని శాంతి చర్చలు కొనసాగించి శాంతియుత పరిస్థితులు నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

జనవరి 1, 2024 నుంచి ప్రారంబమైన ఆపరేషన్ కగార్ 6 నెలల పాప మంగ్లీ సోడి నుంచి ప్రారంభమైంది. ఆమె బీజాపూర్ జిల్లా మూద్దూం గ్రామానికి చెందిన పాప. పోలీసులు కాల్పులు జరిపి 6 నెలల పాపను చంపేసి ఎన్ కౌంటర్ గా ప్రకటిస్తారు. తల్లి ఎక్కడ నిజం చెబుతుందో అని బిడ్డ అంత్యక్రియలకు రానీయకుండా దూరం పెడతారు. ఇది అక్కడ జరుగుతున్నటువంటి ఆపరేషన్ కగార్ యొక్క నిజ స్వరూపం, 7 ఫిబ్రవరి 2024న గోంచోడు గ్రామంలో ఎన్ కౌంటర్ ఒకరి మృతి, చంద్రన్ అనే వ్యక్తి గోందోడు గ్రామంలో ముందే పట్టుకొని అతనిని రాత్రంతా తీవ్ర చిత్రహియలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్ కౌంటర్ ప్రకటించారు. 24 ఫిబ్రవరి 2024 సుక్క జిల్లా బూర్గులంకలో ఎన్ కౌంటర్ ఒకరి మృతి చెందినట్లుగా ప్రకటించారు. ఇది సుక్మా జిల్లాకు చెందినవాడిగా అతన్ని కూడా ఇంటి దగ్గరే పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్ కౌంటర్గా ప్రకటించారు. అంతేకాక మరో 11 మందిని వెంటాడి పట్టుకొని ఊళ్ళో ఉన్న అమరుల స్తూపం వద్దకు తీసుకెళ్ళి ఒక్కొక్కరిని కాల్చి చంపారు. 30 ఏప్రిల్ 2024 టెకెమెటా కాకూర్ ఎన్ కౌంటర్, 10 మంది హత్య. మే 10 న ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగులూరులో ఎన్ కౌంటర్ 12 మంది మృతి. వీళ్లందరూ గ్రామస్థులేనని ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీసోరి బీజాపూర్ కలెక్టర్ వద్దకు ఆదినాసి మహిళలను తీసుకువెళ్లి నిలదీస్తున్న వీడియో మన ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇది బూటకపు ఎన్ కౌంటర్ గా భావిస్తున్నాం. మే 13 న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 2 చిన్నపిల్లల మృతి చెందారు. ఈ ఏడాది కాలం నుంచి తెలంగాణలో జరిగిన రఘునాధపాలె, చల్పాక ఎన్కౌంటర్లతోపాటు అబూజ్మడ్ ఎన్ కౌంటర్లతో ఇప్పటికే 86 మంది ఎన్కౌంటర్లలో మృతి చెందారు. ప్రభుత్వాలు ప్రజాస్వామికంగా పాలన చేయలేనంత కాలం ప్రజాపోరాటాలు అనివార్యంగా వెస్తూనే ఉంటాయి. ఆ ఉద్యమాలను మహూర్తాలు పెట్టి నిశ్శబ్దం చేయాలనుకోవడం అశాస్త్రీయత తప్ప మరొకటి కాదు. సమస్య మూలాలను తడమకుండా పరిష్కరించకుండా ఉద్యమాలను ఎవరూ కూడా నివారించలేమన్నది ఒక చారిత్రక సత్యం. దాన్ని గుర్తించకుండా హత్యాకాండనే నమ్ముకున్న ప్రభుత్వాలు హిట్లర్ ముస్సోలినిల వలె చరిత్రలో కనుమరుగవుతాయి.

కాబట్టి ప్రజాస్వామ్యబద్ధంగా లేని ఏ ప్రభుత్వమైనా కాలగర్భంలో కలిసిపోతాయి.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

# ఏఐ బోధన విద్యార్థులకు వరం

- కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** ఏఐ ఆధారిత అభ్యసనం ఎఫ్ ఎల్ ఎన్ సాధనలో మెరుగ్గా వినియోగించుకుంటే విద్యార్తులకు వరం అవుతుందనీ, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లాలో పైలట్‌గా ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని 114 మంది విద్యార్థులకు ఏఐ ఆధారిత అభ్యసనం అందించేందుకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయా పాఠశాలలో ఎఫ్ఎల్ ఎన్ఏ ఎక్స్ ఎల్ కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఈ ల్యాబ్ ప్రారంభిస్తూ విద్యార్థుల అభ్యసనను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్గా నిర్వహించుటకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందని దీని ద్వారా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ వారికి తగ్గ అభ్యాస కృత్యాలను జనరేట్ చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసనం పట్ల మరింత ఉత్సుకత ను కలిగించేలా బోధన జరపవచ్చని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల కంప్యూ టర్ ల్యాబ్ లో ముచ్చటిస్తూ ఇలాంటి నూతన ఓ రవడిని మన జిల్లాలో ప్రారంభించ డానికి చిన్నారుల ఉత్సాహ మే ప్రేరణ అని, పిల్లలు నిరం తరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్‌ను వినియోగించాలని అన్నారు. ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని మూడు నాలుగు ఐదు తరగతి విద్యార్థులకు వారానికి రెండు రోజులపాటు 45 నిమిషాల అభ్యసనం కంప్యూటర్ లాబ్ ద్వారా నిర్వహిస్తామని డిఈవో గోవిందరాజులు తెలిపారు. ఇందుకు సంబం ధించిన ఉపాధ్యా యుల శిక్ష ణను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆయా పాఠ శాలలకు నాలుగు కంప్యూటర్లను ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను జిల్లా కలెక్టర్ సౌజన్యంతో అందించడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మూడుమాల్, గుడెబలుర్, కర్ని, శివాజీ నగర్ నారాయణపేట, కొల్లంపల్లి కంసాన్పల్లి, పల్లెర్ల, నిడిజింత, గుండుమాల్, నాచారం పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులను నిరంతరం సంబంధిత ఎంఈవోలు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారిగా సమీక్షిస్తారని ప్రతివారం విద్యార్థుల యొక్క అభ్యసనను డాష్ బోర్డు ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక పర్యవేక్షణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని విద్యాసాగర్ తెలిపారు. కంప్యూటర్ల ప్రారంభోత్సవానికి అవసరమైన కంప్యూటర్లను ఆయా పాఠశాలలకు అందించడం జరిగిందని స్కూల్ గ్రాంట్ నుంచే ఇంటర్నెట్ కనెక్షన్ ను పొందాల్సిందిగా తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మెరుగ్గా వినియోగించు కుంటారని తెలియజేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు బాలరాం నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జలమండలిలో నలుగురికి కారుణ్య నియామకం



**మెదక్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** జలమండలిలో నలుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగా మరణించిన నలుగురి ఉద్యోగుల వారసులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాల్ని ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ. అశోక్ రెడ్డి వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేసి బాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సురేష్, ఇతరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో మెలగాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామస్తులు ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం పానగల్ మండలం దావాజి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల పరిశీలించి, సెంట్రల్ లాక్ ఉద్దేశాన్ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాన్ గల్ ఎస్సై, శ్రీనివాసులు, గ్రహదాత ఏ నాగేశ్వరరావు మా పెద్దలు యువకులు మహిళలు పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్‌లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

- జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్



**నర్సాపూర్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ అన్నారు,సోమవారం నర్సాపూర్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ తో పాటు మండల వ్యవసాయ అధికారి దీపిక లు ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసులు తప్పవని ఎరువుల దుకానుల యాజమానులు కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎరువులు పి ఓ ఎస్ మెషిన్ ద్వారానే నిర్ణయించిన ధరలకే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి మందుల పత్రాలను అందజేయాలని అదే విధంగా నిలువ రిజిస్టర్ల రోజువారి అప్డేట్ చేయాలని యజమానులకు సూచించారు.

## మహిళా సాధికారతపై వారోత్సవాలు



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్ధిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై ఫిబ్రవరి 24 నుండి 28 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక ,పొదుపు నష్ట నివారణ చర్యలు ఆర్థికపరపుష్టికి రుణాలు పొందడం, గృహరుణాలు, ఉద్యోగినిలకు, స్వయం ఉపాధి పొందాలనే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల ట్రాన్స్ ఉమెన్స్‌కి, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 25న జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో మహిళా సంఘాలతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు . ఈ కార్యక్రమాన్ని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిపై నిందలు మోపుతూ పబ్బం గడుపుతున్న చిన్నారెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి 50 ఏళ్లలో జరిగే అభివృద్ధిని చేసి వనపర్తిని చరిత్ర పుటల్లోకి ఎక్కించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ కొనియాడారు. సోమవారం ఆయన ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రిపై నిందలు మోపుతూ పబ్బం గడుపుతున్న చిన్నారెడ్డికి దమ్మూంటే ఎవరి గుణగణాలేమిటో చర్చకు రావాలని సవాల్ విసిరారు. మీరు అంత నిజాయితీ పరుడివైతే గత ఎన్నికల్లో వనపరి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన టికెట్‌ను ఎందుకు గుంజుకున్నారని ప్రశ్నించారు. మూడు పార్టీలు మారిన చిల్లర మనిషికి మీ అధిష్టానం ఎన్ని ముడుపులు తీసుకొని బీఫామ్ ఇచ్చిందని, అందులో నీ కెంత ముట్టిందని ఎద్దేవా చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏమి చేయలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినందుకేనీ టికెట్ లాక్కున్నారని అన్నారు. నిరంజన్ రెడ్డి అభివృద్ధి సాధకుడని,లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చాడని, వనపర్తి జిల్లాను సాధించాడని, మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్‌లు, జెఎన్టియు, ఇంజనీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ మహిళా డిగ్రీ కాలేజీ, ఫిషరీస్ కళాశాలను,ఈదుల రిజర్వాయర్లు సాధించాడని గుర్తు చేశారు. లిఫ్టుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపాడని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై నిందలు వేస్తున్న చిన్నారెడ్డి, మేఘారెడ్డిలపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన కార్యక్రమంలో సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఎస్పీ యోగేష్ గౌతమ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి లో బాధితుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారదు అని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించా రు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## వనపర్తి జిల్లా జట్టుకు కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలో తృతీయ స్థానం

**వీపనగండ్ల, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో వనపర్తి జిల్లా కబడ్డీ జట్టు తృతీయ స్థానం నిలిచినట్లు జిల్లా అసోసియేషన్ అసోసియేషన్ కార్యదర్శి మండ్ల కురుమయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు కోసం కృషి చేయడం అభినందనీయమని ఈ కృషిలో భాగంగానే తృతీయ స్థానం పొందడం అభినందనీయమని తెలిపారు. రాబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో విజేతలుగా నిలవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా



తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, మండ్ల కురుమయ్యను జ్ఞాపిక తో సత్కరించారు.

# ఈద్గాలు, మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలి

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. సోమవారం ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాసాలు మార్చ్ 02 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఎస్పీ రూపేష్, ముస్లీమ్ మైనార్టీ పెద్దలు , జిల్లా అధికారుల తో కలిసి రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మైనార్టీ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈద్గాలు మసీదులు ఉన్న ప్రాంతాలలో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు , పట్టణాలు లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలను గుర్తించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈద్గాలు, మసీదు లు ఉన్న ప్రాంతాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన రకాల చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలు, మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలని రంజాన్ మాసంలో రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు . పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగెల ప్రభుత్వం తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దేవుజా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ముస్లీమ్ మతపెద్దలు జిల్లాలోని ఆర్ డి ఓలు, వివిధ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, ఎంపీవోలు, జమైత్ ఉల్మ ప్రెసిడెంట్ ముఫ్తి అస్లాం సుల్తాన్ సాహెబ్, శుభా నషా వా ఇషాత్ జమాతే ఇస్లామీ హింద్ ఇంచార్జ అథెర్ మొహియుద్దీన్ షాహిద్ సహాబ్, ఇషాత్ జమాతే ఇస్లామీ సభ్యులు షేక్ మెహబూబ్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదు

- జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 194 ఫిర్యాదులు




**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ఇలంబర్తి ఫిర్యాదులను స్వీకరించారు. పలు సమస్యలకు అప్పటికప్పుడు పరిష్కారం దిశగా సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డుల జారీలో జాప్యం చేయకుండా త్వరితగతిన కార్డులు జారీ చేయడంపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా విభాగాలకు సంబంధించిన ఆర్జీలను వేగవంతంగా పరిష్కరించడం పై దృష్టి సారించాలని తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో 82 ఫిర్యాదులు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ 46, శానిటేషన్ 5, ట్యాక్స్, హెల్త్ 4 చొప్పున, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు 3 చొప్పున, ఎఫ్ఏ, ఎలక్ట్రికల్, ల్యాండ్ అక్విజిషన్, సిపిఆర్ఓ, యుబిడి విభాగాలకు 2 చొప్పున, హౌసింగ్ విభాగానికి ఒక ఫిర్యాదు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 112 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి 51, ఎల్బీనగర్ 13, శేరిలింగంపల్లి 12, సికింద్రాబాద్ 27, చార్మినార్ 8, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ లు శివ కుమార్ నాయుడు, గీతా రాధిక, పంకజ, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, సిఎంహెచ్ఓ డా పద్మజ, అడిషనల్ సిసిపిలు ప్రదీప్, గంగాధర్, వెంకన్న, రంజిత్ కుమార్,వాటర్ వర్క్స్ జోనల్ మేనేజర్ సాయి రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్, యు బి డీ డైరెక్టర్ వేంకటేశ్వర రావు, యు సి డీ పీ డి దేవేందర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, జెసి రెవెన్యూ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సీఈ పనసారెడ్డి ఇరిగేషన్ ఈ ఈ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసి టన్నెల్‌ను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**దేవరకొండ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్ బిసి) టన్నెల్లో జరిగిన ప్రమాద ఘటనలో గల్లంతైన వ్యక్తుల ఆచూకీ కోసం జరుగుతున్న సహాయక చర్యలను నల్గొండ జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,మాజి మంత్రి కుందూరు జానారెడ్డి ,సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 మంది బాధితులను క్షేమంగా రక్షించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. వారంతా క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. 130 మంది ఎన్ డిఆర్ఎఫ్ సిబ్బంది, 120 మంది ఎస్ డిఆర్ఎఫ్, 24 మంది ఆర్మీ, , 24 మంది సింగరేణి రెస్క్యూ టీమ్,24 మంది హైడ్రా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం విషయంలో మానవ తప్పిదం కానీ, ప్రభుత్వ నిర్లక్ష్యం కాని లేదని అన్నారు. ఆకస్మాత్తుగా సొరంగంలో మట్టి, నీరు చేరడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని, ఘటనాస్థలంలో కూలిన మట్టి, నీటితో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, డిజాస్టర్ మెనేజ్మెంట్ సైనిక బృందాల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైందని,సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మాణ పనులు 2007లో ప్రారంభమయ్యాయని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 10 మీటర్ల సొరంగం పనులు కూడా చేయలేకపోయిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి,వాటిని పూర్తి చేయలేదని మండిపడ్డారు.



మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేసే పనిలో నిమగ్నమైందని, అనుకోకుండా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ,ఆర్%ఙ% బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సహచర ఎం ఎల్ ఏ కుందూరు జైవీర్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎన్డీఆర్ఎఫ్, డిజాస్టర్ మెనేజ్మెంట్ సైనిక బృందం వారు,ఉన్నతాధికారులు,నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) : ఇచ్చిన ఎన్నికల హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఓ బి సి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ఈ ఎంఎల్ సీ ఎన్నికలు తొలి మెట్టనీ,ఉపాధ్యాయులంతా ఏకమై బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వికసిత్ భారత్ వికసిత్ బడ్జెట్ 2025-26 పై మేధావుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేధావుల సమక్షంలో బడ్జెట్ కేటాయింపులు ప్రజలకు జరుగుతున్న మేలుపై విస్తృస్థాయిలో తెలియజేశారు. నల్గొండ పబ్లిక్ స్కూల్లో టీచర్స్ ను బిజెపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైది రెడ్డి, ఎంఎల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి,పిల్లి రామరాజు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్,కంకణాల నివేధిత,చల్లా శ్రీలతా రెడ్డీ,కన్మంతరెడ్డి శ్రీదేవి,టీచర్స్ ఎంఎల్ సీ ఎన్నికలు,పాపారావు,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- బూట్లు పట్టుకొని ఒడ్లపై నడక

**పెనుబల్లి, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** రైతుల పంట పొలాలకు సాగు నీటి విడుదల సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి వ్యవసాయ పొలాల వెంబడి రెండు కిలోమీటర్ల వరకు నడుస్తూ రైతులతో ముచ్చటించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,సాగు నీటి విడుదల షెడ్యూల్ ను సంబంధిత ఆయకట్టు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులకు తెలిపారు, టెయిల్ ఎండ్ విధానంలో సాగునీరు సరఫరా జరగాలని ముందుగా చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు విడుదల కావాలనిఅన్నారు,మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉండాలని, ఎప్పటి కప్పుడు నిల్వలను పరిశీలిస్తూ స్టాక్ విషయమై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు లాభసాటి పంట సాగు చేయాలని అన్నారు, వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకుంటే



మనకు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ సూచించారు,రైతుల పిల్లలు ఎక్కడ చదువుతున్నారు, గ్రామంలో త్రాగునీటి సరఫరా, పాఠశాల, ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నది మొదలగు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస రెడ్డి, పెనుబల్లి మండల తహసీల్దార్ జి. సుధీర్, ఎంపిడిఓ డి. అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఏఇ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## చేతి బోరు పంపులు ఏర్పాటు చేయండి

**మానవపాడు, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవ-పాడు మండల పరిధిలోని సోమవారం జల్లాపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి ముస్లిం మైనార్టీ అన్ని కులాల వారు నివాసం చేస్తున్నారు అని ఈ గ్రామంలో ఎవరు చనిపోయిన ఈ వర్గాలకు తగినట్టుగానే ప్రతి కులానికి స్మశాన వాటికలు కూడా ఉన్నాయి. మన దేశానికి స్వతంత్రం వచ్చి కొన్ని ఏండ్ల సంవత్సరాలు అయినప్పటికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మనకు ప్రత్యేకమైన తెలంగాణ ఏర్పాటైన తరుణంలో గ్రామస్థాయి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శిలు మండల స్థాయి ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు జడ్పిటిసిలు ఎంపీపీలు, జిల్లాస్థాయి ఆర్డీవోలు, డిపిఓలు కలెక్టర్లు మొదలుకొని గ్రామ స్థాయి మొదలుకొని దేశ స్థాయి వరకు ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులు రాజకీయ నాయకులు మారుతున్నప్పటికీ ఈ గ్రామంలో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధి మాత్రం శూన్యం అని చెప్పవచ్చు అన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోయిన తర్వాత వారిని మట్టితో పూడ్చిన అనంతరం స్మశాన వాటికలో చేతి బోరు పంపు నీలు లేక కొనుగోలు చేసిన వాటర్ ప్యాకెట్లతో ప్రజలు తమ చేతులు మాత్రమే కడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వర్షాకాలంలో గ్రామ ప్రజలు మరి ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలిసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై, రాజకీయ ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ



స్మశాన వాటిక చేతి బోర పంపు విషయంలో అధికారులు గానీ, రాజకీయ ప్రజాప్రతినిధులు గానీ ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కానీ పరిస్థితి ఉందని పలువురు గ్రామ ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు , రాజకీయ ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని గ్రామ సామాజిక కార్యకర్త శాంత కుమార్, రామాంజనేయులు , రాజు , రాజేష్ , రామకృష్ణ , బీచుపల్లి కోరారు.

## సింగిల్‌బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలి

- కాలనీలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి
- హౌసింగ్ నిర్మాణ పనులు పరిశీలన
- రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** హుజూర్ నగర్ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ సందర్శించారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి మాట్లాడుతూ 135 బ్లాక్‌లలో 2,160 సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. అనంతరం హౌజింగ్ కాలనీ మొత్తం తిరుగుతూ, నిర్మాణ పనులు పరిశీలించి కాలనిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ లైన్స్, ట్యాంక్స్ (ఎస్ టి పి )లాంటి మౌళిక వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మిగిలిన



ఇండ్లు ఎక్కువ సిబ్బందిని, కూలీలను నియమించుకొని నిర్మాణాలను రెండు నెలలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విదంగా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు, హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి, పిడి ధర్మారెడ్డి, ఎఈ సాయిరాం రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌బుక్‌ల కోసం అనాజ్‌పూర్ రైతుల పోరాటం

**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో సర్వేనెంబర్లు 274, 275, 276, 277, 278, 281 సీలింగ్ భూమిలో 125 మంది రైతులకు 125 ఎకరాలు 1991లో పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనాజ్‌పూర్ గ్రామం నుండి అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా, సిపిఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, ధరణి వచ్చిన తర్వాత



ప్రభుత్వం కొత్త పాస్‌బుక్కులు ఇవ్వకుండా, ఆన్లైన్లో నమోదైన వివరాలను కూడా తొలగించిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా, ఇప్పటికీ న్యాయం జరగలేదని పేర్కొన్నారు. అనాజ్‌పూర్ గ్రామంలో ఫిలిం సిటీ, సంఘీ పరిశ్రమలు ఉండడం వల్ల ప్రభుత్వం ఈ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తోందని ఆరోపించారు. రైతులకు పట్టా పాస్‌బుక్కులు వచ్చేంతవరకు సిపిఎం పార్టీ ఎర్రజెండా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు పట్టా పాస్‌బుక్కులు అందించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఈ. నరసింహ, మండల సభ్యులు ముత్యాలు, శీను, వర్గాల బాలరాజ్, గుండె శివ, ఎం.లింగస్వామి పాల్గొన్నారు. రైతుల తరపున మహేష్, రవి, బిక్షపతి, రాములు, శ్రీనివాస్ సహా 100 మంది రైతులు ఈ పోరాటంలో పాల్గొన్నారు. తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు తమ హక్కుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రభుత్వం త్వరగా స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఎన్నికలు పూర్తయ్యే వరకు 144వ సెక్షన్ అమలు

- బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం
- పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఇతరులు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని-వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,నల్గొండ జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలులో ఉంటుందని వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి ఈనెల 27 సాయంత్రం 4గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం ఎలాంటి, అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు,బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్‌లో ఎవరు రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951,ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల



మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని,ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్,ఎగ్జిట్ పోల్స్ నిషేధమని వెల్లడించారు. అలాగే మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం అమ్మకాలపై సేదం ఉంటుందని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించే మార్చి 3న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఆమె వెల్లడించారు.

## విద్యార్థులకు 'కృత్రిమ మేధ'తో సామర్థ్యాలు మెరుగు

- మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభం
- కలెక్టర్ జితేష్ వి పాటిల్

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'కృత్రిమ మేధ ఆధారిత సామర్థ్యాల మెరుగుదల' కార్యక్రమం విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం మండలంలో అంజనాపురం, మోరంపల్లిబంజర్, బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక గాంధీనగర్ ఎంపీపీఎస్ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ఆయన ప్రారంభించి అభ్యసన తీరుపై విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించారు. ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు ఇంటివద్ద చదువుకునే వాతావరణం కల్పిస్తే పిల్లలు అద్భుతంగా ఫలితాలు సాధిస్తారని, అలాగే తాజాగా ప్రారంభమైన కృత్రిమ మేధ ఆధారిత అభ్యాసన సామర్థ్యాల మెరుగుదల కార్యక్రమంతో పిల్లలు నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఎంతో సులువుగా ఉంటుందన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా బూర్గంపహాడ్ మండలంలోనే ప్రారంభించామని, దీనిని క్రమం తప్పకుండా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వాడుతూ పిల్లలకు సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తల్లిదండ్రులు కూడా




పిల్లలకు తమ సహాయ, సహకారాలు అందిస్తూ ప్రోత్సహించాలన్నారు. తొలుత అంజనాపురం ఎంపీపిఎస్లో ఆయనకు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్, ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ ముజాహిద్, బూర్గంపహాడ్, భద్రాచలం ఎంఈవోలు యదుసింహరాజు, తోటమళ్ల రమ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎవాల్వ్ 9వ ఎడిషన్ నిర్వహించిన యాక్సిస్ బ్యాంక్




**ఖైరతాబాద్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**

: భారత్‌లో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన యాక్సి స్ బ్యాంక్ సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థల (ఎం ఎస్‌ఎంఈ) కోసం హైదరాబాద్‌లో తమ ఫ్లాగ్‌షిప్ నాలెడ్జ్ షేరింగ్ సెమినార్ ఎవాల్వ్ 9వ ఎడిషన్‌ను నిర్వహించింది. 'ఫ్యూచర్ ప్రూఫింగ్ ఎంఎస్‌ఎంఈస్ ఫర్ ది న్యూ-ఏజ్ బిజినెస్' అనే థీమ్‌తో నిర్వహిం చిన ఈ సెమినార్‌లో మారిపోతున్న వ్యాపార పరి స్థితుల్లో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవ డం, డిజిటల్ పరివర్తన, నిర్వహణపరంగా ఎలాం టి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనగలిగే సామర్థ్యా లను సాధించడం వంటి అంశాల ఆవశ్యకత గురిం చి వివరించబడింది. ఇందులో చిన్న, మధ్య తరహా సంస్థలకు చెందిన 100 మంది పైగా ఎంట్రప్రెన్యూ ర్లు పాల్గొన్నారు. యాక్సిస్ బ్యాంక్ కమర్షియల్ బ్యాంకింగ్ గ్రూప్ హెడ్ విజయ్ శెట్టి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, రీజనల్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ (సౌత్) నూతి చక్రవర్తి, సీనియర్ వైస్ ప్రెసిటెండ్ (ట్రెజరీ) సైబల్ సేన్ గుప్తా ఈ సెమినార్‌లో ప్రసం గించారు. ప్యానెల్ డిస్కషన్‌కి యాక్సిస్ బ్యాంక్ కమర్షియల్ బ్యాంకింగ్ గ్రూప్, స్మాల్ బిజినెస్ బ్యాం కింగ్(ఎస్‌బీబీ) డైరెక్టర్, బిజినెస్ హెడ్ సౌరభ్ వధే రా ఆధ్వర్యం వహించారు. సువర్ణ దుర్గా గ్రూప్ ఎం డీ శ్రీనివాస రెడ్డి, బొటానిక్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటె డ్ ఫౌండర్, 3ఎండీ గౌరవ్ సోని, పారడైమ్ గ్రూప్, క్వాంటెలా ఇంచార్జి, ఫౌండర్, గ్రూప్ సీఈవో శ్రీధర్ గాధి తదితర ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. ఎంఎస్‌ఎంఈ పరిశ్రమపై తమ అభిప్రాయాలు తెలియజేశారు .కార్యకలాపాలను క్రమబద్ధీకరించు కునేందుకు, పోటీ తత్వాన్ని పెంచుకునేందుకు, మార్కెట్లో మరింతగా విస్తరించేందుకు ఉపయోగప డే పరిష్కార మార్గాలను ఎంట్రప్రెన్యూర్లకు ఈ కార్యక్రమం ద్వారా యాక్సిస్ బ్యాంక్ అందిస్తోంద న్నారు. వాస్తవ ప్రపంచంలో డిజిటల్ పరివర్తన, నిర్వహణ సామర్థ్యాలు, కొత్త తరం వ్యాపార వ్యూ హాల గురించి లోతైన సమాచారాన్ని ఈ సెమినార్ అందిస్తుందన్నారు. తద్వారా మార్కెట్లో ఒడిదుడు కులను ధీమాగా అధిగమించేందుకు ఎంఎస్‌ఎం ఈలకు ఇది తోడ్పడుతుందన్నారు.

# అంతర్జాతీయ మహిళా సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యం



**ఈ నెల 28, మార్చి 1వ తేదీల్లో..**

**భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం సహకారం**

**హైదరాబాద్ (జనంసాక్షి)**

మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్‌ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 ఫిబ్రవరి 28, మార్చి 1వ తేదీలలో గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి తెలిపారు. ఈ సదస్సు వివరాలు తెలిపేందుకు హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్స్ లో ఉన్న ది ప్లాజా హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కానున్నారని చెప్పారు. ఇది ఒక విశిష్టమైన కార్యక్రమం అన్నారు. ఇది మహిళా పారిశ్రామికవేత్తలకు నెట్‌వర్కింగ్, సహకారానికి ఒక వేదికను అందిస్తుందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు పరిశ్రమ నిపుణులు, విధాన నిర్ణయాధికారులు, అంతర్జాతీయ వాణిజ్య ప్రతినిధులు, మహిళా వ్యాపారవేత్తలు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సదస్సు ప్రధానంగా వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్థిరమైన వ్యాపార వృద్ధికి దోహదప డటాన్ని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌కు భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార పథకం ద్వారా నిధులు లభించాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా పారిశ్రామికవేత్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు నేతృత్వంలోని సంస్థలు ఎంఎస్‌ఎంఈ రంగంలో 20 శాతం వాటాను కలిగి ఉన్నారన్నారు. దేశవ్యాప్తంగా 23 శాతం మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని చెప్పారు. దేశ జీడీపీలో 13.5 నుంచి 15 శాతం వరకు వాటాను కలిగి ఉన్నారన్నారు. ఈ ఈవెంట్ థీమ్ 'ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్' అన్నారు. అత్యాధునిక వ్యాపార విధానాలు అవలంబించడం, పర్యావరణహిత కార్యక్రమాలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మెరుగుపరచడం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార ప్రపంచంలో మహిళా పారిశ్రామికవేత్తల ఎదుగుదల, విజయానికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

# ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైంది



**గద్వాల్ నడిగడ్డ, ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**

ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిందని,ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండి, తమ వివరాలు, బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీ.సీ ద్వారా యుఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు,పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పనిసరి అని అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆధార్ కార్డులో చిన్న మార్పులకు నివాస ధ్రువపత్రం సరిపోతుందని, అయితే జన్మతేదీ సవరణకు తప్పనిసరిగా జన్మ ధ్రువపత్రం అవసరం అని స్పష్టం చేశారు. జన్మ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవో కు ఆదేశించారు. విద్యార్థులు అపార్ కార్డు కోసం నమోదు చేసుకునే ముందు, వారి ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ,నీట్ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఆధార్ నమోదు,అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ నవీకరణ ప్రక్రియకు సంబంధించి ఆధార్ సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,ప్రాజెక్టు మేనేజర్ నరేష్,ఈ.డీఎం శివ,డీఎంహెచ్ఓ సిద్ధప్ప,లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి,డీడబ్ల్యూఓ సునంద,మున్సిపల్ కమిషనర్లు, మీసేవ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వారణాసి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురి దుర్మరణం

**కాశీకి వెళుతూ బైక్ ను తప్పించబోయి టిప్పర్‌ను ఢీకొన్న కారు**

**మృతులు న్యాల్ కల్ మండలవాసులుగా గుర్తింపు**





**న్యాల్ కల్, ఫిబ్రవరి 24, (జనం సాక్షి)**

ద్విచక్ర వాహనాన్ని తప్పించ బోయి టిప్పర్ ను కారు "ఢీ" కొన్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రమాద స్థలంలోనే మృత్యువాత పడగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయాల పాలైన విషాదకర సంఘటన ఉత్తరప్రదేశ్, వారణాసి వద్ద చోటు చేసుకుంది. ఇద్దరు దంపతులతో పాటు మరో వ్యక్తి ఘటనా స్థలం లోనే మృతి చెందారు. ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రయోగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ కాశీ విశ్వనాథున్ని దర్శించుకునేందుకు ప్రయాణం సాగిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు, మృతులు, క్షతగాత్రులు, ఘటనాస్థలిలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మామిడిగి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి (46) (నీటి పారుదల శాఖ డిఈ), విలాసిని (40), మల్గి గ్రామానికి చెందిన మల్ రెడ్డి (35), రాయికోడ్ మండలం, ఇటుక పల్లి గ్రామానికి చెందిన జ్ఞాన్ రెడ్డి, సంగారెడ్డి, రాజంపేటకు చెందిన విశాల, రాథోడ్ లు ఈ నెల 22 న, శనివారం రాత్రి 6 గురు కలిసి ఎర్టికా కారులో కుంభమేళాకు బయలు దేరారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆదివారం రాత్రి 10:40 గంటల సమయంలో వారణాసి నుండి కాశీ విశ్వనాథున్ని దర్శించుకునేందుకు వెళుతుండగా ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి టిప్పర్ ను కారు బలంగా ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కారు నుజ్జు నుజ్జవడంతో కారులో ఉన్న వెంకట్ రెడ్డి, విలాసిని, మల్ రెడ్డిలు ఘటనా స్థలంలోని మృతి చెందారు. కారులో ఉన్న మరో ముగ్గురిలో విలాసిని సోదరి విశాల (42), రాథోడ్ (36)లకు తీవ్ర గాయాలయ్యాయి, జ్ఞాన్ రెడ్డి(45) కి స్వల్పంగా గాయాలవ్వడంతో స్థానిక పోలీసులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాలను కాశీలోని ప్రభుత్వ మార్చురీకి తరలించారు.

**అనాథలైన చిన్నారులు**

నీటి పారుదల శాఖాలో డీఈ గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి, విలాసినిలు మృతి చెందడంతో వారి కుమార్తె హర్షిత (9), కుమారుడు కన్న (7) చిన్నారులు ఇద్దరు అనాథలవ్వడంతో వారి స్వగ్రామంలో విషాద ఛాయలు నెల కొన్నాయి. విలాసిని సోదరి విశాలకు తీవ్రంగా గాయాలవ్వడంతో ప్రస్తుతం మృత్యువుతో పోరాడుతోంది.

విశాల భర్త మృతి చెందగా.. తన కూతురుతో కలిసి సోదరి విలాసిని వద్దే

ఉంటూ గత కొంతకాలంగా జీవనం సాగిస్తోంది. దంపతుల బంధు వైన మల్గి గ్రామానికి చెందిన మృతుడు మల్ రెడ్డికి ఓ కూతురు, ఓ కుమారుడు ఉన్నారు. మృతులు, క్షత గాత్రుల గ్రామాలైన మామిడిగి, గంగ్వార్, ఇటుక పల్లి, రాజంపేట గ్రామాల్లోని పలువురు ప్రజానీకం తీవ్ర దిగ్భ్రాంతిని గురయ్యారు. అధికార, విపక్ష పార్టీల శ్రేణులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, పలువురు భక్తులు మృతుల స్వగృహాలకు వెళ్లి కన్నీటి పర్యంతమయ్యారు.

# అర్హులైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాలివ్వాలి




**ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా ఆరోగ్య కార్డులివ్వాలి**

**హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హెచ్ యూజే నిరసన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**

జర్నలిస్ట్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే - టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం లక్డికాపూల్ వద్ద ఉన్న హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హెచ్ యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హెచ్ యూజే అధ్యక్ష కార్యదర్శులు బి.అరుణ్ కుమార్ బి జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు అనేక సమస్యలతో బాధ పడుతున్నారని చెప్పారు. సకాలంలో అక్రిడిటేషన్ కార్డులు కూడా పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల గడువును మరోసారి పొడిగించకుండా కొత్త కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. బీపీఎల్ కింద గుర్తించి జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని చెప్పారు. జర్నలిస్ట్ ఆరోగ్య కార్డులు రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. కేరళతో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్టు గా జర్నలిస్ట్ లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లపై దాడులను అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. మహిళా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం హెచ్ యూజే ప్రతినిధి బృందం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధిక, హెచ్ యూజే ఉపాధ్యక్షులు జి వీరేష్, బి కాలేబ్, జి రేణయ్య, సంయుక్త కార్యదర్శులు జె క్రాంతి, ఎస్ మాధవరెడ్డి, పి లక్ష్మణ్ రావు, తలారి శ్రీనివాస్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సీహెచ్ మధుకర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ ఆర్గనైజేషన్ చట్టంలో మార్పులు?



## ముసాయిదా సిద్ధం అంటున్నారు!

**(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)**

బొగ్గు గనుల భవిష్య నిధి సంస్థ చట్టంలో మార్పులు ఉంటాయి అంటున్నారు. ( సిఎంపిఎఫ్) దీనికోసం ప్రాథమిక ముసాయిదాను సిద్ధం చేశారట. విస్వసనీయ సమాచారం ప్రకారం, ప్రాథమిక ముసాయిదాకు సంబంధించి కోల్‌కతాలోని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఒక సమావేశం జరిగింది. దీనిలో, కోల్ ఇండియా అనుబంధ కంపెనీల డైరెక్టర్లు ముసాయిదాపై సిబ్బందితో చర్చించి సూచనలు తీసుకున్నారు. ఈ పి ఎఫ్ ఓ తరహాలో చెల్లింపు ప్రక్రియ మొదలైన వాటిని సరళీకరించాలని ఒక సూచన వచ్చిందని చెప్పబడింది. ఈ సమావేశంలో, కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ క్లెయిమ్‌లకు సంబంధించిన అంశంపై చర్చించారు. బొగ్గు రంగానికి చెందిన కాంట్రాక్ట్ కంపెనీలు సకాలంలో క్లెయిమ్‌లను సమర్పించకపోవడంతో, కార్మికులకు చెల్లింపులు చేయడంలో సమస్య ఉంది. ఈపిఎఫ్ఓ లో ఈ పని ఆన్‌లైన్‌లో జరుగుతుంది. పెన్షన్ అంశంపై కూడా చర్చించనున్నట్లు చెబుతున్నారు. సీఎంపిఎఫ్ చట్టంలో మార్పుల ముసాయిదాపై కార్మిక సంఘాల ప్రతినిధుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని చెబుతున్నారు. ఈ సందర్భంలో, క్యాప్టివ్, వాణిజ్య మరియు ప్రైవేట్ బొగ్గు కంపెనీల ప్రతినిధులతో కూడా చర్చలు జరిగాయి. సమాచారం ప్రకారం, చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ రిటైర్డ్ అదనపు కార్యదర్శి నేతృత్వంలో చట్టంలో సవరణ కోసం ముసాయిదాను సిద్ధం చేస్తున్నారు. బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అనేది బొగ్గు మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణలో ఉన్న ఒక చట్టబద్ధమైన సంస్థ, ఇది బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధనల చట్టం, 1948 ప్రకారం స్థాపించబడింది. సీఎంపిఎఫ్ అనేది బొగ్గు గని కార్మికులకు ప్రత్యేకంగా ఒక ప్రావిడెంట్ నిధి. బొగ్గు గని కార్మికులకు ఆర్థిక భద్రత మరియు పదవీ విరమణ ప్రయోజనాలను అందించడం సీఎంపిఎఫ్ లక్ష్యం. ఇందులో మార్పులు తప్పని సరిగా కార్మికుల అనుకూలంగా ఉంటాయి అని ఆశిద్దాం.




# తాసిల్దార్ హామీతో బాధితుల దీక్ష విరమణ

**చారకొండ , ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**

చారకొండ మండల కేంద్రంలో ఇండ్లు కోల్పోయిన బాధితుల కు న్యాయం చేయాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం సమక్షంలో చర్చలు జరగగా తాసిల్దార్ సునిత మాట్లాడుతూ 20 రోజులలో బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి వారిని ఆదుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం తో మండల కేంద్రంలో చెరుకుపల్లి చౌరస్తా లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బాధితుల దీక్షలను అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చొరవతో తహసిల్దార్ , ఉప తహసిల్దార్ ఇచ్చిన హామీతో దీక్షను విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, చింత ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు, చారకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బి. బాలస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షులు గ్యార రాజు , ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక సంపాదకులు కే వెంకటేశ్వర్లు , రైతు సంఘం జిల్లా నాయకులు టి. కిషోర్, సిపిఐ తాలూకా నాయకులు పరుశరాములు, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, సిపిఎం నాయకులు మానుపాటి వెంకటయ్య, బాధితులు అశోక్ రెడ్డి , వెంకటమ్మ, గుండె బాలనారి, అనసూయమ్మ నల్ల రాములమ్మ ,సుమతమ్మ, లాలమ్మ ,నల్ల కిరణ్ ,గ్యార లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి కలెక్టరేట్ లో సోమవారం ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఏం.ఎల్.సి. ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి కలెక్టరేట్ లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజకవర్గం లో ఓటు హక్కు కలిగి ఉండి దరఖాస్తు చేసుకున్న వారు ఓటును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25 ఫిబ్రవరి 2025

# క్యాడర్‌ను మరిచి.. కారువైపు చూసి..!!

- బీఆర్ఎస్ పట్టభద్రులపై ఆశలుపెట్టుకున్న బీజేపీ అభ్యర్థి
- అంజిరెడ్డి వ్యవహారశైలిలో సొంత పార్టీలో లుకలుకలు
- స్థానిక పోరు ముందు చీకటి ఒప్పందమంటూ కాంగ్రెస్ ప్రచారం
- రాబోయే రోజుల్లో నష్టపోతామనే భావనలో బీఆర్ఎస్ శ్రేణులు





**స్థానిక సంస్థల ఎన్నికల ముందు బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు కుదిరాయంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో లేకపోవడం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేసే పరిస్థితి అనివార్యంగా ఉందని నేపథ్యంలో గులాబీ, కమలం పార్టీలు ఒక్కటేననే భావన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బీజేపీ అభ్యర్థుల్లో ఒకరైన అంజిరెడ్డి వ్యవహార శైలి కూడా అదేరకంగా ఉండటం పార్టీ శ్రేణులను కలవరపరుస్తోంది. క్యాడర్‌ను మరిచి కారు పార్టీలోని ఓటర్లపై ఆశలు పెట్టుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులను నమ్ముకున్న అంజిరెడ్డి వ్యవహారం నచ్చ కొందరు బీజేపీ నాయకులు చేతులెత్తేశారని క్యాడర్‌లో చర్చ మొదలైంది.**

**స్పెషల్ కరస్పాండెంట్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
పార్టీ ఆవిర్భావం నుంచి ఆయువు పట్టుగా ఉన్న ఉమ్మడి మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ జిల్లాల పరిధిలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లేకపోవడం అనూహ్య పరిణామమే. బీఆర్ఎస్‌కు చెందిన కరీంనగర్ మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ పోటీలో ఉన్నప్పటికీ ఆయనకు పార్టీ అధిష్టానం మద్దతు ప్రకటించలేదు. పోటీకి దూరంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఓటమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులున్న దరిమిలా బీజేపీ అభ్యర్థులనే మొదటి ఆప్షన్‌గా ఎన్నుకోవాల్సిన పరిస్థితి. బిజెపీ నుండి బరిలో ఉన్న అంజిరెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందినవారు కావడంతో బీఆర్ఎస్ నుంచి గట్టి మద్దతు లభించే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ ఓటమి, అంజిరెడ్డి స్థానికుడనే కారణంతో బీజేపీకి లోపాయికారిగా మద్దతు దొరకే ఛాన్సున్నట్టు ప్రచారం జోరందుకుంది. అదేవిధంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అంజిరెడ్డికి బంధువు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో సునీతా లక్ష్మారెడ్డికి ఆర్థికపరమైన అంశాల్లోనూ సహకరించినట్టు చెబుతుంటారు. స్థానికత, బంధుత్వం, వ్యాపారాల దృష్ట్యా బీఆర్ఎస్ నుంచి అంజిరెడ్డికి సహకారం దొరకే అవకాశాలున్నాయి. దీనికి ఆయన కూడా అన్నిరకాల యత్నాలూ చేస్తున్నారు.

### అతివిశ్వాసంతో ఎమ్మెల్సీ అభ్యర్థి

అధికార కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత, ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల పోటికి దూరంగా ఉండటంతో పట్టభద్రులు బీజేపీకి పట్టంగడతారని అంజిరెడ్డి అతివిశ్వాసంతో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రచారం కూడా ప్రణాళికబద్ధంగా లేదని, క్యాడర్ కూడా అందుబాటులో ఉండటం లేదని పార్టీ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ గట్టి మద్దతు ఇస్తుందనే నమ్మకంతోనే బీజేపీ కార్యకర్తల పట్ల చిన్నచూపు చూస్తున్నట్టు ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. గులాబీ నాయకులతో నిరంతరం టచ్‌లో ఉంటూ సొంత పార్టీని విస్మరించడం పట్ల విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.

### బీఆర్ఎస్‌లో గందరగోళ పరిస్థితి

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు బరిలో ఉన్నచోట బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వేరే పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని చెప్పే పరిస్థితులు ఎందుకొచ్చాయని ప్రశ్నలు వేస్తున్నారు. బహిరంగంగా కాకపోయినా లోపాయికారిగా అయినా బీజేపీకి ఓటువేయాలని చెప్పడం రాబోయే స్థానిక ఎన్నికల్లో నష్టం చేస్తుందనే భావన వ్యక్తమవుతోంది. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీకి ఇలాంటి పరిణామాలు ఊహించలేదని వాపోతున్నారు. కాంగ్రెస్‌ను బూచీగా చూపి వేరేవారికి ఓటు వేయండని సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను పురమాయించడం భవిష్యత్తుకు ప్రతిబంధకం. ఈ భావన ప్రజల్లోకి బలంగా వెళ్తే రాబోయే రోజుల్లో తమను కూడా నమ్మరని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

## దేవరయాంజాల్ తిరుమల కాలనీ ప్రహరీ గోడ కూల్చేయండి

- తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడుబి.ఎన్.రాంమోహన్



**శామీర్‌పేట, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ 13వ వార్డులోని తిరుమల కాలనీ లేఔట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ వెంటనే తొలగించాలని తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రాంమోహన్, దళితవాడ సభ్యులు మున్సి పాలిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సోమవారం దేవరయాంజాల్ నుండి తూంకుంట లోని మున్సిపల్ కార్యాలయం వరకు వారు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎన్ ఎస్ : 132 ప్రకారం తిరుమల కాలనీవాసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల ఇంకనూ వివక్షతను చూపుతున్న వారిపై షెడ్యూల్ కులాల–షెడ్యూల్ తెగల అత్యాచార నిరోధక చట్టం 1989 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితవాడ రోడ్డు సమస్యను ప్రజావాణిలో ఐడియాకు ఫిర్యాదు చేశామని, తిరుమల కాలనీ లేఔట్ కు గోడలు కట్టుకోవడం చట్ట విరుద్ధమని అధికారులకు వివరించామని తెలిపారు.తెలంగాణ మున్సిపాలిటీ ఆక్టివ్ సెక్షన్ నెంబర్ 137 మరియు 185ను పకడ్బందీగా అమలు చేయాలని వారు కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా దళితవాడపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధి కారుల బృందం విచ్చేసి రెండు చోట్ల మాత్రమే ప్రహరీని కూల్చివేశారని, తిరుమల కాలనీవాసులు అడ్డుకోవడంతో మిగతా ఆరు చోట్ల కూల్చకుండా వెళ్లిపోయారని అసహనం వ్యక్తం చేశారు. మున్సి పాలిటీ హైడ్రా అధికారులు తిరుమల కాలనీ, దళితవాడ వాసులను ఇరువైపులా వారిని కూర్చో బెట్టి మాట్లాడి మిగతా ఆరు గోడలను కూల్చేయ్యా లని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి.ఎన్. రామ్మోహన్, జి. గోవింద్, టి.మహంకాళి, టి.ఈశ్వర్, ఎన్. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి బిల్ కలెక్టర్, అసిస్టెంట్ ఉద్యోగి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** ఆస్తి పన్నును పెంచకుండా లంచం డిమాండ్ చేసిన రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి 11 సర్కిల్ అవినీతి బిల్ కలెక్టర్, అసిస్టెంట్ ఉద్యోగిలిద్దరూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. సోమవారం మైలార్ దేవ్ పల్లి వార్డు కార్యాలయంలో రూ.45 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ సర్కిల్‌లో బిల్ కలెక్టర్గా సి. మధు విధులు నిర్వహిస్తూ ఓ ఫ్యాక్టరీ బాధితుడి ఆస్తి పన్ను పెంచకుండా తనకు రూ.1 లక్ష డిమాండ్ చే డిమాండ్ చేసి అసిస్టెంట్ ఉద్యోగి ఎ2 రమేష్ ద్వారా రూ.45వేలు వసూలు చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులకు ముందస్తుగానే ఫిర్యాదు చేయడంతో మైలార్ దేవ్ పల్లి వార్డు కార్యాలయంలో వెంటనే అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ వారిరువురిని వల వేసి పట్టుకున్నారు. ఎ2 రమేశ్ నుండి లంచం మొత్తం రికవరీ చేసి అతడి కుడి చేతి వేళ్లు రసాయన పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో బిల్ కలెక్టర్ మధు, అసిస్టెంట్ ఉద్యోగి రమేష్ లను అరెస్టు చేసి మొదటి అడిషనల్ జడ్జి ముందు హాజరు పరిచారు. నాంపల్లి కోర్టు ఎస్పీఇ, ఏసీబీ ల ప్రత్యేక న్యాయ మూర్తి సమక్షంలో విచారణ చేపడుతున్నారు.

## న్యాల్‌కల్ కేజీబీవీ బాలికలకు కరాటే శిక్షణ



**న్యాల్‌కల్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** "స్వయం ఆత్మరక్షణ" కోసం మేము సైతం అంటూ.. బాలికలు కరాటే శిక్షణ పొందుతున్నారు. సర్వ శిక్ష అభియాన్, "ప్రధానమంత్రి శ్రీ సెల్ఫ్ డిఫెన్స్" కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో కరాటే మాస్టర్ (శిక్షకుడు) సిద్దు స్వామి బాలికలకు శిక్షణ అందిస్తున్నారు. ఆరవ తరగతి నుండి 9వ తరగతి బాలికలకు ఉదయం ఎనిమిది గంటల నుండి 9 గంటల వరకు శిక్షణ అందిస్తున్నారు. బాలికలు తమను తాము రక్షించుకునేందుకు "స్వయం ఆత్మరక్షణకు" మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకులు వివరించారు. పాఠశాల ఇన్చార్జి ఎస్ ఓ సంగీత, పీఈటి భూమికల పర్యవేక్షణలో కరాటే శిక్షణ కొనసాగుతోంది.

## ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కి జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూలు, బస్సులలో సీట్ల పరిమితి కంటే ఎక్కువగా విద్యార్థులను తరలించడంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసినట్లు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ కురువ పుల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూలు యజమాన్యం ఆగడాలు రోజు రోజు కు పెరిగిపోతు స్కూల్ లో సరైన సదుపాయాలు లేకుండా సరైన విద్యార్హలేని టీచర్లతో తక్కువ జీతాలు ఇస్తూ నాణ్యమైన విద్యను అందించకుండా, కేవలం అధిగ ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్నారని, తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని, ఎంఈఓల పర్యవేక్షణ కరువైందని, వారు తనిఖీలు చేయడం లేదని,ఇది ఇయర్ ఎండింగ్ కాబట్టి స్కూల్ యజమాన్యాలు టెన్త్ క్లాస్ విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రైవేటు స్కూల్సలో బాత్రూమ్స్ టాయిలెట్స్, లెట్రిన్స్ రూమ్స్ లేవని,ఆట స్థలాలు లేవని,రోడ్ల పక్కన స్కూల్స్ ఉండడం వలన సౌండ్ పొల్యూషన్ ఎయిర్ పొల్యూషన్ వల్ల విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని,కొన్ని స్కూళ్లలో బాత్రూమ్స్ లేకపోవడం వల్ల టాయిలెట్ సమయంలో విద్యార్థులు బహిరంగ ప్రదేశాలలో గుంపులు గుంపులుగా వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్నారని, ఫైర్ సేఫ్టీ లేదని,కాంపౌండ్ వాల్స్ లేవని, సరిపడి టీచర్లు లేరు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతంలో కు ఐజ లోని కృషవేణి స్కూల్లో విద్యార్థిని ఫీజు కోసం చితుకబాదినారని, సమయపాలన పాటించడం లేదని,డి ఏడ్, బీ ఎడ్ లేని వారి, టెట్ అర్హత లేనివారితో తక్కువ జీతాలు ఇచ్చి నాణ్యత లేని విద్యను బోధిస్తున్నారని,దయచేసి జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కూల్స్ పైన చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రించాలని,అదేవిధంగా స్కూల్ బస్సులలో పరిమిత సీట్ల కన్నా అదనంగా విద్యార్థులను గ్రామాల నుంచి బస్సులో నిలబెట్టుకుని తరలిస్తున్నారని, వెంటనే డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఈ బస్సుల పైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా సీట్ల పరిమితకీ లోబడే విద్యార్థులను ఎక్కించాలని, తక్షణమే బస్సుల ఫిట్నెస్ లేని వాటిని సీజ్ చేయాలి అని జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో మాధవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే..

- ఉపాధ్యాయుల వెన్నంటే ఉంటా.. సమస్యల పరిష్కారిస్తా..
- ఆశీర్వదించి గెలిపించండి
- ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య

**కామారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల వెన్నంటే ఉంటూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని, ఆశీర్వదించి గెలిపించాలని కరీంనగర్, నిజామాబాద్,మెదక్ అదిలాబాద్ జిల్లాల బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్ తపస్ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డితో కలిసి మల్క కొమురయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ.. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తేనే ఉపాధ్యాయులు పాఠశాలల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పనిసరిగా ప్రతి ఉపాధ్యాయుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉన్నందున అందరిని కలవలేకపోతున్నాను అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ముగ్గురు బిజెపి అభ్యర్థుల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తాయన్నారు. తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనన్నారు.




## రెడ్డి సామాజికవర్గం నేతలపై మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ మండిపాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** తనకు గతంలో కేంద్ర మంత్రి పదవి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకుండా సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని కాంగ్రె స్ సీనియర్ నేత, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో సోమవారం ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్ ఆదర్శనగర్‌లో జరిగిన యాదవ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కులగణన చేపట్టి బిసి కులాల లెక్కలు తేల్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన ప్రక్రియ పూర్తి చేశారన్నారు. అందుకే యాదవుల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు సమావేశం ఏర్పా టు చేసుకున్నట్లు తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే ఆమె పాత్ర ఏం లేదన్నవాళ్లు కులగణను తప్పుల తడక అంటే ఎవరు నమ్ము తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పుడు 'రెడ్డి' భజన సంఘాలు కాంగ్రెస్‌లోకి వచ్చాయని ఆయన గుర్తు చేసారు. అప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకున్నది ఇదే సామాజికవర్గం నేతలని అంజన్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. ఇక నుంచి యాదవుల కు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వకుంటే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ ఓడిపోయే సమయంలో తనకు ఎంపి టికెట్ ఇచ్చారని ఆయన విమర్శించారు. పార్టీ ఓడిపోయి ఇంట్లో కూర్చున్న దానం నాగేందర్‌ను తీసుకవచ్చి కాంగ్రెస్ పార్టీ ఎంపి ఇస్తే ఓడిపోయారని పేర్కొన్నారు. తనకు వర్కింగ్ ప్రెసిడెం ట్ పదవిని ఈ భజనగాళ్లు రెడ్లు ఇవ్వలేదని, సోనియాగాంధీకి చెప్పి తనకు లాలూ ప్రసాద్ యాదవ్ ఆ పదవి ఇప్పించారని అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు.తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వొద్దని పార్టీ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జగ్గారెడ్డి అడుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించానరు. ఎమ్మెల్యేగా ఓడి పోయి ఎంపిగా పోటీ చేసేది ఈ రెడ్డి సామాజికవర్గమేనని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఎన్నికలలో జీవన్ రెడ్డి ఓడిపోయినా మళ్లీ ఆయనకు ఎంపి టిక్కెట్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. పక్కపార్టీ వాణ్ణి తీసుకొచ్చి ఎంపి టిక్కెట్ ఇచ్చారని, పార్టీ గెలిచే సమయంలో తనకు ఎంపి టిక్కెట్ ఇవ్వలేదని అంజన్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. సికింద్రాబాద్ ఎంపి టిక్కెట్ తనకు ఇస్తే గెలిచేవాడినని, దానం నాగేందర్‌కు టిక్కెట్ ఇవ్వడం వల్లనే పార్టీ ఓడిపోయిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వజ్రేష్ యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, గజ్జి భాస్కర్ యాదవ్‌తో పాటు యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చేతబడి అనుమానంతో హత్య

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** అనుమానం పెనుభూతమై ఓ వ్యక్తి దారుణ హత్యకు కారణమైన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించిన వివరాల ప్రకారం... చందానగర్ పరిధి పాపిరెడ్డి నగర్ లో నివాసముండే ఎండి. నాసిర్(41) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతనికి చాలాకాలంగా చందానగర్ పరిధి నెహ్రూ నగర్ లో నివాసముండే ఎలక్ట్రిషన్ ఎండి. ఫక్రుద్దీన్(28)తో పరిచయం ఏర్పడింది. దీంతో వారిరువురు అప్పుడప్పుడు మాట్లాడుతుండేవారు. ఈ క్రమంలో ఫక్రుద్దీన్ తండ్రి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో ఫక్రుద్దీన్ కు అతని మిత్రుడైన నాసిర్ పై అనుమానం కలిగింది. గత కొంతకాలంగా నాసిర్ మంత్రాలను నేర్చుకుని చేతబడి చేస్తున్నాడని, చేతబడి విద్యను జహీరాబాద్ లో నేర్చుకుని తమపై ప్రయోగిస్తున్నాడని అనుమానంతో పలుమార్లు అతనితో వాదనకు దిగాడు. దీంతో నాసిర్ అతనితో మాట్లాడకుండా ఉండగా ఫక్రుద్దీన్ కు సైతం అనారోగ్యం కలిగి రోజుకి నాలుగైదు సార్లు రక్తస్రావం జరిగేది. దీనికి తోడు తనకున్న పాత పరిచయంతో ఫక్రుద్దీన్ తన సోదరి ఎంగేజ్మెంట్ నెల రోజుల క్రితం జరిగిన క్రమంలో దానికి నాసిర్ ను అతిథిగా పిలువగా ఆ పెళ్లి రద్దు అవుతుందని ఫక్రుద్దీన్‌తో చెప్పడం, పెళ్లి నిజంగానే క్యాన్సల్ కావడంతో మరింత కక్ష పెంచుకున్న ఫక్రుద్దీన్ తన మిత్రుడైన మహమ్మద్ అలీకి నాసిర్ గురించి వివరిస్తూ అతడి సమస్యను తొలగించాల్సిందిగా కోరాడు. దీంతో అలీ, ఫక్రుద్దీన్ కలిసి అలీమిత్రుడైన రౌడీషీటర్ బురాన్ ను కలిసి సమస్యను వివరించారు. దానికి అంగీకరించిన బురాన్ నాసిర్ను పిలిచి ఫక్రుద్దీన్‌తో కొంత మొత్తాన్ని నాసిర్కు ఇప్పించి మ్యాటర్‌ను సెటిల్ చేశాడు. ఇదే అదనుగా భావించిన నాసిర్ పలుమార్లు ఫక్రుద్దీన్ కు ఫోన్ చేసి అదనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో విసిగిపోయిన ఫక్రుద్దీన్ మ్యాటర్ సెటిల్ చేసుకుందామని చెప్పి ఈనెల 21న చందానగర్ పరిధి గోపి నగర్ చెరువు కట్ట వద్దకు నాసిర్ను రమ్మని చెప్పాడు. దీంతోపాటు తన మిత్రుడైన మహమ్మద్ అలీ, రౌడీ షీటర్ బురాన్, మరో మిత్రుడు అజార్, మహమ్మద్ కలీం చెరువుకట్ట వద్దకు అందరూ కలిసి మద్యం సేవించారు. అనంతరం మాటా మాటా పెరిగి ఫక్రుద్దిన్ నాసిర్ పై దాడికి దిగగా అతనితో పాటు మిగిలిన వారు సైతం కర్రతో దారుణంగా దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్ర గాయాల పాలైన నాసిర్ ను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా దెబ్బలకు తాళలేక అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అనంతరం సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు నిందితుల కోసం గాలించి ఫక్రుద్దీన్, బురాన్, కలీం, మహమ్మద్ అలీ లను అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు అజార్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కేసును నమోదు చేసుకుని నిందితులను రిమాండ్‌ను తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



## ఆస్తి పన్ను మాఫీ కోసం రూ.లక్ష డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** ఇంటి ఆస్తి పన్ను పెంచకుండా ఉండేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసి బిల్ కలెక్టర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం పరిధిలో కలకలం రేపింది. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీలోని మైలార్‌దేవ్ పల్లి బిల్ కలెక్టర్ మధు ఓ వ్యక్తిని ఆస్తి పన్ను పెట్టకుండా చూస్తామని, అందుకు రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బాధితుడు మల్లాడిదేవ్‌పల్లిలోని మహిపాల్ హెూటల్ వద్ద రూ.45 వేలు బిల్ కలెక్టర్ మధు అసిస్టెంట్ రమేష్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మధు, రమేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టారు.



## రెడింగ్టన్‌లో ఐఫోన్16పై ఆఫర్లు

దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్బీఐ బ్యాంకులకు చెందిన క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసిన వారికీ ఈ ప్రత్యేక ఆఫర్ వర్తించనున్నది. అలాగే రూ.6 వేల వరకు ఎక్స్చేంజ్ బోనస్ పొందవచ్చును.

# ఆరేండ్లలో రద్దీ రెట్టింపు హైదరాబాద్



ఎయిర్‌పోర్టులో రాబోయే ఆరేండ్లలో ప్రయాణీకుల రద్దీ దాదాపు రెట్టింపు కానుందని జీఎమ్మార్ గ్రూప్ అంచనా వేస్తున్నది. ఇక్కడి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జీఎమ్మార్ గ్రూప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో రాబోయే ఆరేండ్లలో ప్రయాణీకుల రద్దీ దాదాపు రెట్టింపు కానుందని జీఎమ్మార్ గ్రూప్ అంచనా వేస్తున్నది. ఇక్కడి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని (ఆర్‌జీఐఏ) జీఎమ్మార్ గ్రూప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) సీఈవో ప్రదీప్ ఫణికర్ పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 2030-31నాటికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ప్యాసింజర్ ట్రాఫిక్ ఏటా 50 మిలియన్ల (5 కోట్లు)కు చేరవచ్చన్నారు.

ప్రస్తుతం 29 మిలియన్లు (2.9 కోట్లు)గా ఉండొచ్చని చెప్పారు. 'దేశంలోని మెట్రో నగరాల్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఎయిర్‌పోర్టుల్లో హైదరాబాద్ ముందున్నది. గత ఏడాది మార్చికల్లా విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ 2.5 కోట్లుగా ఉన్నది. ఈ ఏడాది మార్చి ఆఖరుకు 2.9 కోట్లుగా రికార్డు కాగలదు. 2031 మార్చి 31 నాటికి ఇది 5 కోట్లను తాకుతుందని నమ్ముతున్నాం.' అని ప్రదీప్ తెలియజేశారు. నిజానికి ఇప్పటికే ఏటా 4 కోట్ల ప్రయాణీకుల రద్దీని తట్టుకునేలా ఎయిర్‌పోర్టులో కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధిపర్చినట్టు చెప్పారు. 2008లో 1.2 కోట్ల ప్రయాణీకుల రద్దీ సామర్థ్యంతో ఈ ఎయిర్‌పోర్టును నిర్మించిన సంగతి విదితమే. కాగా, 2023తో పోల్చితే గత ఏడాది ఎయిర్‌పోర్టుకు 36 లక్షల ప్రయాణీకులు పెరిగారని ప్రదీప్ వివరించారు. ఢిల్లీలో మినహా దేశంలోని మరే ఇతర ఎయిర్ పోర్టుల్లోనూ ఈ స్థాయి పెరుగుదల లేదని గుర్తుచేశారు.

### కార్గో టెర్మినల్ విస్తరణ

ఎయిర్‌పోర్ట్‌లో ప్రస్తుతమున్న కార్గో టెర్మినల్‌ను దాదాపు రూ.215 కోట్లతో విస్తరించే దిశగా వెళ్తున్నామని, రూ.155 కోట్లతో కొత్తగా మరో టెర్మినల్ నిర్మించబోతున్నామని మొత్తం రూ.370 కోట్ల పెట్టుబడి పెట్టనున్నామని ప్రదీప్ ఈ సందర్భంగా వెల్లడించారు. నూతన టెర్మినల్‌తో వార్షిక సామర్థ్యం 4 లక్షల టన్నులకు చేరగలదన్నారు. మే నెలలో నిర్మాణం పూర్తి కావచ్చని, జూన్ లేదా జులైనాటికి అందుబాటులోకి రావచ్చన్నారు. కాగా, ఈ విమానాశ్రయంలో ప్రస్తుతం గంటకు 34-35 విమానాల రాకపోకలు జరుగుతున్నాయని, 42దాకా కూడా వచ్చిపోయే సామర్థ్యం ఇక్కడి రన్‌వేలకు ఉందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) రూ.2,700 కోట్లకుపైగా ఏకీకృత నిర్వహణ ఆదాయాన్ని అందుకున్నామని, ప్రయాణీకుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా రాబోయే సంవత్సరాల్లో 10 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. అయితే 65-70 శాతం ఏరోనాటికల్ వైపు నుంచే ఆదాయం వస్తున్నదన్న ఆయన ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 1.80 లక్షల టన్నుల కార్గో రవాణా జరుగవచ్చన్న ఆశాభవాన్ని కనబర్చారు. ఇది గతంతో పోల్చితే 20 శాతం ఎక్కువ. ఇక అంతర్జాతీయ షిప్పింగ్ నుంచే మెజారిటీ ఆదాయం వస్తున్నది. ఎర్ర సముద్రంలో సంఘర్షణలతో ఇంటర్నేషనల్ కార్గో పెరిగిందన్నారు. కాగా, జీహెచ్ఐఏఎల్‌లో జీఎమ్మార్ గ్రూప్‌నకు 74 శాతం వాటా ఉంటే.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వాలకు 13 శాతం చొప్పున వాటాలున్నాయి.

### హైదరాబాద్ టూ మదీనా

హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాలోని మదీనాకు నూతన విమాన సర్వీసులను ఇండిగో ఎయిర్‌లైన్స్ శుక్రవారం ప్రారంభించింది. వారంలో మూడు రోజులపాటు ఈ విమానాలు నడుస్తాయి. సోమ, గురు, శనివారాల్లో ఈ సర్వీసులుంటాయి. ప్రయాణ సమయం 5 గంటల 47 నిమిషాలు. ఈ సర్వీసులతో మిడిల్‌ఈస్ట్‌కు దక్షిణాసియా, ఆగ్నేయాసియాల నుంచి వెళ్లే ప్రయాణీకులకు హైదరాబాద్ చక్కని వేదిక కాగలదన్న విశ్వాసాన్ని ఎయిర్‌పోర్ట్ సీఈవో ప్రదీప్ ఫణికర్ వెలిబుచ్చారు.

## ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లు



వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టు లేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టులేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఎకానమీతో అవకాశాలూ.. ఇబ్బందులూ రెండూ ఉన్నాయన్నారు. శుక్రవారం ఇక్కడ సూక్ష్మ ఆర్థిక, బ్యాంకింగ్, ఫైనాన్స్ అంశాలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కోజీకోడ్, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో రావు పాల్గొన్నారు. మాట్లాడుతూ.. స్వల్పకాలిక లాభాలపై ఉత్సుకత.. వ్యక్తుల్లో దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను కనుమరుగయ్యేలా చేస్తున్నదన్నారు. అందుకే ఆర్థిక సంస్థలు రుణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని, కస్టమర్లకూ ఆర్థికపరమైన విషయాల్లో ఉన్న రిస్కులను తెలియజేసి.. వారిలో అవగాహనను పెంచాలని సూచించారు. మోసాల నుంచి వినియోగదారులను రక్షించడంలో ఆర్థిక అక్షరాస్యతే కీలకమన్నారు.

## కియా సెల్టోస్ 2025 వెర్షన్



సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కారు రూ.11.13 లక్షల నుంచి రూ.20.5 లక్షల లోపు ధరల శ్రేణిలో లభించనున్నది. ఎనిమిది అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ఎల్ఈడీ హెడ్‌లైట్స్, ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్స్, గ్లాస్ బ్లాక్ ఎక్స్‌టీరియర్, ఆరు స్పీకర్ ఆడియో సిస్టమ్, స్టీరింగ్-మౌంటెడ్ కంట్రోల్స్, టైప్-సీ చార్జింగ్ పోర్ట్, రియర్ ఏసీ వెంట్స్, 1.5 లీటర్ల పెట్రోల్, టర్బో పెట్రోల్, టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది.

## గ్రాన్యూల్స్ చేతికి స్విస్ సంస్థ

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ స్విట్జర్లాండ్‌కు చెందిన కరెన్సీ సీహెచ్ఎఫ్ 20 మిలియన్లు. మన కరెన్సీలో రూ.192 కోట్లకు పైమాటే. అంతర్జాతీయ కస్టమర్లను ఆకట్టుకోవడానికి, సీడీఎంవో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు జరిపినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కొనుగోలు ఒప్పందం ఈ ఏడాది తొలి అర్ధభాగం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న థెరపెటిక్స్ సెగ్మెంట్‌తోపాటు సీడీఎంవో విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనున్నట్లు ప్రకటించారు. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

## ఆగని సూచీల నష్టాలు

స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. వరుసగా నాలుగోరోజూ శుక్రవారం కూడా సూచీలు భారీగా నష్టపోయాయి. వాహన, ఫార్మా, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు భారీగా జరగడం, విదేశీ నిధుల తరలింపు కొనసాగుతుండటంతో మదుపరులు అమ్మకాల బటన్ నొక్కారు. స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. వరుసగా నాలుగోరోజూ శుక్రవారం కూడా సూచీలు భారీగా నష్టపోయాయి. వాహన, ఫార్మా, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు భారీగా జరగడం, విదేశీ నిధుల తరలింపు కొనసాగుతుండటంతో మదుపరులు అమ్మకాల బటన్ నొక్కారు. ఫలితంగా వారాంతం ట్రేడింగ్‌లో ఇంట్రాడేలో 600 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 424.90 పాయింట్లు కోల్పోయి 75,311 వద్ద నిలిచింది. మరోసూచీ నిఫ్టీ 117.25 పాయింట్లు పతనం చెంది 22,795.90 వద్ద నిలిచింది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 685.8 పాయింట్లు, నిఫ్టీ 163.6 పాయింట్ల చొప్పున నష్టపోయాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల తరలింపుకొనసాగుతుండటం, అమెరికా టారిఫ్ పెంపు ప్రతిపాదనలో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నదని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సీ తెలిపారు. ఐటీ, టెలికం, వాహన, రియల్టీ, ఆయిల్‌అండ్ గ్యాస్ రంగ షేర్లలో అత్యధికంగా అమ్మకాలు జరిగాయి. కుప్పకూలిన వాహన రంగ షేర్లు వాహన రంగ షేర్లు కుప్పకూలాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించుకునే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటంతో ఆటోమొబైల్ రంగ షేర్లు 6 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో అత్యధికంగా మహీంద్రా అండ్ మహీంద్రా షేరు 6.07 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు టీవీఎస్ మోటర్ 3.81 శాతం, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ 2.64 శాతం, అపోలో టైర్స్ 2.49 శాతం, టాటా మోటర్స్ 2.46 శాతం, అశోక్ లేలాండ్ 2.05 శాతం, హీరో మోటోకార్ప్ 1.45 శాతం, బజాజ్ ఆటో 1.40 శాతం, మారుతి సుజుకీ, ఎంఆర్ఎఫ్ షేర్లు కుదేలయ్యాయి. మొత్తంగా బీఎస్ఈ ఆటో ఇండెక్స్ 2.60 శాతం తగ్గి 48,135.22 వద్ద నిలిచింది. వీటితోపాటు అదానీ పోర్ట్స్, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు కూడా నష్టపోయాయి. కానీ, టాటా స్టీల్, లార్సెన్ అండ్ టుబ్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి.

## ముక్కులో వేలు పెట్టుకుని ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టించిన మస్క్ కుమారుడు..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎవరికీ భయపడరు. ఆయనే అందరినీ భయపెడుతుంటారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ తాజాగా ఆయన్నే భయపెట్టాడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కుమారుడు. ముఖ్యంగా ముక్కులో వేలు పెట్టుకుని మరీ ఈ నాలుగేళ్ల బుడతడు ట్రంపునకు ముచ్చెమటలు పట్టించాడు. దెబ్బకు యూఎస్ అధ్యక్షుడు క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన.. 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించినట్లు తెలుస్తోంది. ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కథ ఇదేనా మరేదైనాఉందాఇప్పుడు తెలుసుకుందాం.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి అందరికీ తెలిసిందే. ఏమాత్రం భయం, బెరుకు లేకుండా అందరినీ భయపెట్టే ఈయన్నే తాజాగా మస్క్ కుమారుడు భయపెట్టినట్లు తెలుస్తోంది. కేవలం ముక్కులో వేలు పెట్టుకునే ట్రంపునకు మచ్చెమటలు పట్టించినట్లు అర్థం అవుతుంది. దీంతో భయంతో అల్లాడిపోయిన ట్రంప్.. క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను మార్చేశారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుండగా.. అసలు మస్క్ కుమారుడు అంతగా ఏం చేశాడో తెలుసుకోవాలని చూస్తు న్నారు.

టెస్లా, ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ ఇటీవలే తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన విషయం అందరికీ తెలిసిందే. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ ఓ సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఈక్రమంలోనే మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు. ఇదంతా మనకు తెలిసిందే కాగా.. ఒకానొక క్షణంలో డొనాల్డ్ ట్రంప్ పక్కనే నిల్చుని ముక్కులో వేలు పెట్టుకున్నాడు. ఆపై దాన్ని తీసి డెస్క్‌పై రాశాడు. దీన్ని గమనించిన ట్రంప్.. ఆ చేష్టలకు భయపడిపోయినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఆ డెస్క్‌ను తన ఆఫీసు నుంచి తొలగించాడని పలు మీడియా కథనాలు వివరిస్తున్నాయి. అయితే డెస్క్‌ను మారుస్తున్నట్లు ట్రంప్ ట్రూత్ ద్వారా పోస్టు చేసి మరీ చెప్పాడు. ముఖ్యంగా ఓవల్ ఆఫీసులోని 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించానని చెప్పుకొచ్చారు. దాని స్థానంలో సీఅండ్ఓ డెస్క్‌ను పెట్టించినట్లు వివరించారు. అలాగే ఇది తాత్కాలికం మాత్రమేనని చెప్పారు. శ్వేతసౌధంలోని 7 డెస్కుల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుందని.. ఈ సీఅండ్ఓ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు వాడారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించామన్నారు. అది చాలా అత్యవసరం అని చెప్పగా.. మస్క్ కుమారుడు చేసిన చేష్టల వల్లే ట్రంప్ దీన్ని మార్చారని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా ట్రంప్ చాలా శుభ్రతను పాటిస్తారని.. కానీ ఇటీవలే మస్క్ కుమారుడు చేసిన పనుల వల్లే ఈ టేబుల్ మార్చారంటూ పెద్ద ఎత్తున కథనాలు వస్తున్నాయి. మరి దీనిపై అటు ట్రంప్, ఇటు మస్క్ ఎలా స్పందిస్తారో చూడాలి.

**మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు.**

## మహిళల ఖాతాల్లోకి రూ.2500



శివరామచారి మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన విధంగా ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధం అయింది. ప్రతీ నెల మహిళల ఖాతాల్లో రూ.2500 జమ చేస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అర్హులైన మహిళల అకౌంట్లలో నెలకు రూ.2500 చొప్పున అందించనున్నట్లు తెలిపింది. వచ్చే నెల 8వ తేదీ నుంచే ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. స్వయంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పగ్గాలు చేపట్టింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను బీజేపీ శాసనసభా పక్షం ఎన్నుకోగా.. ఆమె ఇటీవలే రామ్‌లీలా మైదానంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో పాలనపై రేఖా గుప్తా ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చేందు కు.. తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇప్పటికే సీఎం రేఖా గుప్తా స్పష్టం చేశారు. అందులో భాగంగానే తొలి రోజు నుంచే కీలక నిర్ణయాలను తీసుకోవడం ప్రారంభిం చారు. అదే సమయంలో ఢిల్లీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం.. మహిళలకు నెల నెలా అకౌంట్లలో రూ.2500 జమ చేస్తామని.. తాజాగా ముఖ్యమంత్రి రేఖా గుప్తా స్పష్టం చేశారు. ఢిల్లీలోని అర్హులైన మహిళలకు మార్చి 8వ తేదీ నుంచి నెలకు రూ.2,500 మొత్తాన్ని వారి ఖాతాల్లోకి జమచేయనున్నట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును ప్రకటించిన తర్వాత మాట్లాడిన ఆమె.. హామీలన్నింటినీ బీజేపీ నెరవేరుస్తుందని చెప్పింది. అయితే ఈ పథకం ఢిల్లీ కొత్తగా తీసుకువచ్చేది కాదు. గతంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం.. మహిళ లకు ప్రతీ నెలా అందించింది. ఇక ఎన్నికల వేళ.. తాము ఢిల్లీలో మళ్లీ అధికారంలోకి వస్తే అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 2,100 ఇస్తామని ప్రకటించింది. అందుకు ప్రతిగా.. తాము అధికారంలోకి వస్తే రూ. 2,500 ఇస్తామని బీజేపీ ప్రకటించింది.

ఢిల్లీ ఎన్నికల వేళ బీజేపీ ఇచ్చిన హామీలు

అర్హులైన మహిళలకు నెలకు రూ.2500

రూ. 500కే గ్యాస్ సిలిండర్.. హెూలీ, దీపావళి పండగలకు ఒక్కో ఉచిత సిలిండర్

గర్భిణీలకు రూ.21 వేలు సాయం, 6 పోషకాహార కిట్లు అందజేత

మురికివాడల్లో నివసించే ప్రజలకు రూ.5 లకే భోజనం

ఢిల్లీలోని ప్రజలందరికీ ఉచితంగా రూ.10 లక్షల వైద్య చికిత్స

ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలను సాకారం చేయడం.. ఢిల్లీలోని 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల బాధ్యత అని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. మహిళలకు ఆర్థికంగా సహాయం అందించేందుకు తమ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అన్నింటినీ కచ్చితంగా నెరవేరుస్తామని తేల్చి చెప్పారు. మార్చి 8వ తేదీ నాటికి మహిళల ఖాతాల్లో తప్పకుండా డబ్బులు జమ చేస్తామని తెలిపారు. ఇక ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాలు కైవసం చేసుకుంది. 10 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలతో ప్రతిపక్షానికి పరిమితం అయింది.

## దొంగతనాలు చేసి ప్రియురాళ్లను కుంభమేళా తీసుకెళ్లిన యువకులు..

దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది ప్రముఖులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఈక్రమంలోనే ఓ ఇద్దరు యువకులు కూడా తమ ప్రియురాళ్లతో అక్కడకు వెళ్లి పుణ్య స్నానాలు అచరించాలనుకున్నారు. కానీ వారి వద్ద డబ్బులు లేకపోయేసరికి దొంగతనాలకు పాల్పడ్డారు. మొత్తంగా లక్షల్లో చోరీ చేసి ఆ పాపపు సొమ్ముతోనే కుంభమేళాకు వెళ్లారు. కానీ తిరిగొచ్చేసరికి పోలీసులు వచ్చి షాక్ ఇచ్చారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అజయ్ శుక్లా, సంతోష్ కోరిలు స్నేహితులు. అయితే వీరిద్దరూ చెరో అమ్మాయిని ప్రేమిస్తున్నారు. ఈక్రమంలోనే నలుగురూ కలిసి తిరుగుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇటీవలే కుంభమేళా ప్రారంభం కాగా.. ఈ రెండు జంటలు కలిసి అక్కడకు వెళ్లాలనుకున్నారు. ఈక్రమంలోనే అజయ్, సంతోష్‌లు ఇద్దరూ కలిసి డబ్బుల కోసం దొంగతనాలు చేయాలనుకున్నారు. ఎంత ఎక్కువ మొత్తంలో దోచేస్తే అంత బాగా ఎంజాయ్ చేయొచ్చని భావించారు. ఈక్రమంలోనే ద్వారకానగర్‌లోని అనేక ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డారు. బంగారు ఆభరణాలు సహా, దొరికినకాడికి నగదును దోచేశారు. ఆపై ప్రియురాళ్లను తీసుకుని ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా వెళ్లారు. అక్కడే పుణ్య స్నానాలు చేస్తూ.. ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు. అయితే తమ ఇళ్లల్లో చోరీలు జరిగిన బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. ఈక్రమంలోనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. చోరీ జరిగిన స్థలాల్లో నిందితుల వేల ముద్రలు గుర్తించారు. ఈక్రమంలోనే 15 చోట్ల చోరీలకు పాల్పడింది అజయ్, సంతోష్‌లేనని తేల్చారు. ఆపై వారి సెల్ ఫోన్ల సిగ్నల్ ఆధారంగా కుంభమేళా వెళ్లినట్లు గుర్తించారు. దీంతో వారిని పట్టుకునేందుకు పోలీసులు సైతం కుంభమేళా వెళ్లారు. కానీ అక్కడ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో వారిని గుర్తించలేకపోయారు. తిరిగి మధ్య ప్రదేశ్ చేరుకున్నారు. అజయ్, సంతోష్‌లు కుంభమేళాల నుంచి ప్రియురాళ్లను తీసుకుని తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈక్రమంలోనే పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేశారు. మొత్తంగా 4 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆపై విచారణ జరపగా.. తామే ఈ దంగతనాలను పాల్పడ్డట్లు నిందితులు ఒప్పుకున్నారు. మొత్తంగా 15 చోట్ల చోరీలు చేయగా.. రూ.7 లక్షల విలువైన సొమ్మును కాజేసినట్లు చెప్పారు. అయితే ఇందులో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినట్లు కూడా స్పష్టం చేశారు.

## లేని శాఖకు మంత్రి.. 20 నెలలుగా బాధ్యతల నిర్వహణ..

పంజాబ్ ప్రభుత్వం ఉనికిలో లేని ఓ శాఖకు మంత్రిని కేటాయించింది. గత 20 నెలలుగా ఆయన ఈ శాఖపై బాధ్యతలు కూడా నిర్వహిస్తు న్నారు. అయితే ఎట్టకేలకు ఈ తప్పును గుర్తించిన సర్కారు.. దాన్ని సవరించేందుకు ఓ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో విషయం వెలుగులోకి రాగా.. ప్రజలంతా ముక్కున వేలేస్కుంటు న్నారు. ముఖ్యంగా బీజేపీ అయితే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఉనికిలోనే లేని ఓ శాఖకు పంజాబ్ ప్రభుత్వం ఓ మంత్రిని కేటాయించింది. ఆయన కూడా ఏడాదిన్నర కాలంగా ఆ బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. అయితే 20 నెలల తర్వాత సర్కారు.. ఈ విషయాన్ని గుర్తించింది. దీంతో దాన్ని సవరించేందుకు ఓ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీన్ని గుర్తించిన ప్రజలు, ప్రతిపక్షాలు ముక్కున వేలేసుకుంటుండగా.. బీజేపీ మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఇదేం చోద్యమంటూనే.. పరిపాలను ఆమ్ ఆద్మీ పార్టీ జోక్‌గా తీసుకుందని చెప్పుకొచ్చింది.

2022వ సంవత్సరంలో పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఆమ్ అద్మీ పార్టీ విజయం సాధించింది. ఈక్రమంలోనే ఆప్ భగవంత్ మాన్‌ను ముఖ్యమంత్రిని చేసింది. అయితే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మే నెలలో కుల్దీప్ సింగ్ ధలివాల్‌కు రెండు శాఖలు కేటాయిస్తూ మంత్రిగా ప్రకటించారు. ముఖ్యంగా ఎన్ఆర్ఐ వ్యవహారాలు సహా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను అప్పగించింది. ఇదంతా బాగానే ఉండగా.. 2024 చివరలో పంజాబ్ ప్రభుత్వం మరోసారి పునర్వ్యవస్థీకరణ చేసింది. ముఖ్యంగా 2024 సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆధ్వర్యంలో సర్కారు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే తాజాగా దీన్ని మారుస్తున్నంటూ మరోసారి గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అయితే గతంలో విడుదల చేసిన దాంట్లో మంత్రి కుల్దీప్ సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలో లేదని కూడా చెప్పుకొచ్చింది. దీన్ని గుర్తించిన ప్రజలు సహా ప్రతిపక్షాలు ముక్కున వేలేస్కుంటున్నాయి. కానీ బీజేపీ మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. అసలు సీఎంకు కూడా తెలియని ఓ శాఖను మంత్రికెలా కేటాయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పంజాబ్‌లో పాలలను ఆమ్ ఆద్మీ పార్టీ ఒక జోక్‌గా తీసుకుందని బీజేపీ ఆరోపించింది. అసలు ఉనికిలోనే లేని శాఖకు మంత్రిని కేటాయించడం ఏంటని.. అందులోనూ దానికి ఆయన 20 నెలలుగా బాధ్యతలు నిర్వహించడం ఏంటోనంటూ వ్యగ్యాస్త్రాలు విసిరింది. ఈ విషయం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు కూడా తెలియకపోవడం దారుణం అని చెప్పుకొచ్చింది. అసలు పంజాబ్ సర్కారు పరిస్థితి ఎలా ఉందో ఈ ఒక్క విషయం చూస్తేనే అర్థం అయిపోతుందంటూ మండిపడింది. ప్రస్తుతం ఈ వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, మహాశివరాత్రి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**



**ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, 25, 26, 27 తేదీల్లో జరిగే మహాశివరాత్రి జాతరకు సంబంధించి సోమవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పిలు, సిఐ, ఆర్ఐ, ఎస్ఐలతో భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 27 న జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు,ఎలక్షన్ ముందు,ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత,తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండలని,ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ,పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపా తంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారు లను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ,పట్టభద్రుల పోలింగ్ కి సంబంధించి 41 పోలింగ్ కేంద్రలో 23,347 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందన్నారు.

**మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత**

నెల 25,26,27 తేదీల్లో వేములవాడలో జరిగే మహాశివరాత్రి జాతరకు పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు,

సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చలేని ప్రభుత్వాన్ని ఎలా నమ్ముతారు?

**మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్, పార్లమెంటు సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ ప్రచారం కోసం కామారెడ్డి విచ్చేసిన సందర్భంగా మొదట బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బార్ అసోషియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదులతో సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత జిల్లా గ్రంథాలయం వద్ద పట్టభద్రులు ఓటర్లను కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి కె అరుణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉపాధ్యాయలు, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ పార్టీ అనేక హామిలిచ్చిందని,

హామీలను నెరవేర్చలేక వాళ్ళ అభ్యర్ధిని పెడితే ఎక్కడ ప్రశ్నిస్తారోనని భయంతో అభ్యర్థిని పెట్టలేదన్నారు. బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదని కాంగ్రెస్ అంటోందని,మరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు 5 డిఎలు ఎన్నికలకు ముందు క్లియర్ చేస్తామని చెప్పి ఒక్కటి కూడా చేయలేదని ఆరోపించారు. పీఆర్సీ ఇవ్వలేదని, సిపిఎస్ రద్దు



చేసి ఓపిఎస్ అమలు చేయలేదని,దేశంలో ఎక్కడా తెలంగాణ లాంటి పాలన లేదని అభివృద్ధిలో తెలంగాణ మోడల్ అని చెప్తున్నారని విమర్శించారు. ప్రజల్ని మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ మోడల్ అని,ఆరు గ్యారెంటీల పేరుతో 420హామీలిచ్చారని ఎద్దేవా చేశారు. అన్ని చేస్తున్నామని శ్వేతపత్రం విడుదల చేస్తారు. క్షేత్రస్థాయికి వెళ్తే పథకాలు అందడం లేదన్నారు. కొందరికి ఇచ్చి అందరికి ఇచ్చామని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు 2500 పింఛన్, పింఛన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు 4 వేల భృతి, అమ్మాయిలకు స్కూటీలు, పై చదువులకు రుణాలు ఇస్తామని ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఇక్కడ టీచర్ ఎమ్మెల్సీనే నిలబెట్టలేదని. సీఎం ప్రచారానికి వచ్చి ఎవరిని ఓట్లడుగుతారని అన్నారు. గ్రాడ్యుయేట్లు మీకు ఎందుకు ఓటెయ్యాలని,కేసీఆర్ చేసిన మోసం కంటే సీఎం రేవంత్ రెడ్డి ఎక్కువగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో మార్పు కోసం ఎన్నికల్లో హామీలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని,సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 తర్వాత అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పినా 14 నెలలు దాటినా అమలు చేయలేదన్నారు. మీరు చెప్పిన ఏ డిక్లరేషన్ అయినా అమలు చేసారా అని ప్రశ్నించారు. మాట్లాడితే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందంటున్నారని, ఎన్నికలకు ముందే కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని తెలియదా అని అన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉందని,ఎన్నికల్లో పాల్గొనేది విద్యావంతులు, మేధావులు,ఈ ఎన్నికలు తెలంగాణ

భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ఎన్నికలని,తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అనుభవం లేని పాలన సాగిస్తున్నాడన్నారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కూలిన ఘటనలో 42 మంది బయటపడ్డారని,మరొక 8 మంది ఆచూకీ ఇప్పటికి తెలియలేదని,ఈ ఘటనపై సీఎంకు సీరియస్ నెస్ లేదని స్పష్టం అవుతుందన్నారు.

ఈ సమయంలో ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన సీఎం ఎన్నికల ప్రచారంలో ఉన్నారని, బీజేపీ మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలవబోతుందని, గెలిచే అభ్యర్థులను ఓడించేందుకు డబ్బులు తీసుకుని టికెట్ ఇచ్చారన్న ప్రచారాన్ని ఓ వర్గం మీడియా ప్రచారం చేస్తోందని, ఇది ముమ్మాటికీ కుట్రలో భాగమే అన్నారు.

## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు

**మహిళా ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇవ్వటంపై సదస్సు**

**గోదావరిఖని (జనంసాక్షి)**



సింగరేణి అర్జీ.1 జియం కార్యాలయం సమావేశ హాలులో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, మహిళా ఉద్యోగులకు సుటబుల్ జాబ్ ఇవ్వటం దానిపై ఒక సదస్సును నిర్వహించడం జరిగింది. సదస్సులో అర్జీ 1లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో పనిచేయు మహిళా ఉద్యోగులు, మహిళా ఉన్నతాధికారులతో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరైనారు. జియం మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారతదేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం అని తెలిపారు. ఈ చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా జారీచేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుంది. చట్టాల ద్వారా కార్యాలయంలో మహిళల లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించి లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగం అని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానతలను ఉల్లంఘిస్తుంది. కార్యాలయాలలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేసిన యడల తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు,

అధికారుల సంఘం ప్రసిడెంట్ మల్లేశం, ఏజీ.ఎం ఐఇడి ఆంజనేయులు, ఎఐటియుసి ప్రతినిది పద్మ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి, కమిటీ సభ్యులు లా ఆఫీసర్ అఫ్రీన్ సుల్తానా, సింగరేణి స్కూల్ తెలుగు పండిట్ శశికళ, అన్ని గనులు, డిపార్ట్మెంట్ మహిళా ఉద్యోగులు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**



చుక్క లక్ష్మీభాయి సైన్స్ అవార్డు కౌన్సిల్, హైదరాబాద్ వారి సారథ్యంలో ఇటీవల జరిగిన సైన్స్ టాలెంట్ సర్చ్ పరీక్షలో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో 3 వ,6 వ ర్యాంకులు పొందారని ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. అవార్డులు సాధించిన విద్యార్థులలో 7 వ తరగతికి చెందిన అన్నాడి ఆశ్రిత్ రాష్ట్రస్థాయిలో 3 వ స్థానం, 8 వ తరగతికి చెందిన పబ్బతి విద్వాన్ రెడ్డి రాష్ట్రస్థాయిలో 6 వ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ సర్చ్ పరీక్షలో రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ డా౹౹ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు,రాము, గైడ్ టీచర్ మహేందర్ లు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ స్కాంలో ఆస్తులు అప్పగించే ప్రక్రియ షురూ

**హైదరాబాద్ (జనంసాక్షి)**

అగ్రిగోల్ స్కాం లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈడీఅటాచ్ చేసిన ఆస్తులను అప్పగించే ప్రక్రియ ప్రారంభమైంది. అగ్రిగోల్కు చెందిన రూ. 3,339 కోట ఆసులను గతంలో ఈడీ సీజ్ చేసింది. ఇప్పుడు ఈ ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారం రూ.6వేల కోట్లకు చేరాయి. అయితే ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసుపై ఈడీ విచారణ చేపట్టింది. స్థిరాస్తి వ్యాపారం పేరుతో అగ్రిగోల్డ్ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, ఒడిశా, అండమాన్, నికోబార్ దీవుల్లోనూ పెద్ద ఎత్తున డిపాజట్లు వసూలు చేసింది. అనంతరం మోసాలకు పాల్పడింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో సీఐడీ కేసులు నమోదు అయ్యాయి. అయితే బినామీల పేరుతో అగ్రిగోల్డ్ సంస్థ రూ.వేల కోట్ల విలువైన ఆస్తులను దాచుకుంది. అంతేకాదు డిపాజిట్లకు సంబంధించిన నిధులు కూడా మళ్లించారు. ఈ మేరకు ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసింది.మొత్తం 19 లక్షల మంది నుంచి 32 లక్షల ఖాతా ద్వారా డిపాజిట్లు సేకరించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ డిపాజిట్ల వసూళ్ల కోసం అగ్రిగోల్డ్ 130 సంస్థలను స్థాపించినట్లు తేలింది. ఈ సంస్థకు అవ్వా వెంకటరామారావు సారథ్యం వహించారు. డిపాజిటర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను విద్యుత్తు, పాడి, వినోద, ఆరోగ్య పరిశ్రమల వంటి వాటికి మళ్లించారని వెల్లడించింది. ఇందుకోసం వేల మందిని ఏజెంట్లుగా నియమించి మొత్తం రూ.6.380 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడినట్లు ఈడీ దర్యాప్తులో తెలింది. దీంతో రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. తాజాగా ఈ ఆస్తులను అప్పగించాలని ఈడీ నిర్ణయించింది. ఈ మేరకు ప్రక్రియను ప్రారంభించింది.

## 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**

ఈ నెల 27న జరిగే మెదక్, నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా ఈ నెల 25 సాయంత్రం 4.00 గంటల నుండి 27 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు.



**ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు, ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు,

హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126 (1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## హోరాహోరీగా బగ్గీల ఫైనల్ పోటీలు

**నర్సాపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)**



నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ బాహ్ సే ఇండియా పోటీలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఎలక్ట్రికల్ కార్ రేసింగ్ పోటీలు హోరాహోరీగా జరిగాయి ఈ పోటీలకు 51 బృందాలు సాంకేతికంగా తనిఖీ చేయగా వాటిలో 44 చెట్లు కఠినమైన సవాళ్లకు ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి వరకు అర్హత సాధించి పోటీలో తలపడ్డాయి నాలుగవ రోజు నాలుగు గంటల పాటు ఎండురెన్స్ నిర్వహించారు ఇందులో ద్రోణాచార్య అవార్డు అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ కు చెందిన బీమా గౌడు పాటిల్ కళాశాల కారు నెంబర్ ఈ 47 మొదటి స్థానం దక్కించుకుంది రెండవ స్థానంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఔరంగాబాద్ నిలువగా మూడవ స్థానంలో నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కళాశాల నిలిచింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ వి బాల కిష్టారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ఆటోమెటిక్ అండ్ సెమీ కండక్టర్ తయారీలో ఆవిష్కరణలకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారతదేశంలో రెండవసారి నిర్వహించే అవకాశం మా కళాశాలకు దక్కడం గర్వకారణంగా ఉందన్నారు విద్యార్థులకు తరగతి గది అవతల పాఠ్యాంశాలను నేర్చుకునేందుకు కృషి చేస్తామన్నారు బి.వి.ఆర్ ఐటి కళాశాల టెక్నాలజీలకు మారుపేరుగా ఇంజనీరింగ్ విద్య నందు ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు.

## మూడు రోజుల పాటు లిక్కర్ దుకాణాలు బంద్

**హైదరాబాద్ (జనంసాక్షి)**



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మూడు రోజుల పాటు ఉమ్మడి ఏడు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం-వరంగల్- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఎలక్షన్ జరగనుంది. ఇక ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కేవలం ఎన్నికలు జరగనున్న ఉమ్మడి జిల్లాల్లో మాత్రమే కాకుండా, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాల్లోనూ ఈ బంద్ వర్తించనుంది. కొల్లూరు, ఆర్సీపురం పోలీస్? స్టేషన్ల పరిధిలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఓటర్లను మభ్యపెట్టకుండా మద్యం దుకాణాలు బంద్? చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్

చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ ప్రకటించారు. కల్లు కంపౌండ్‌లు, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్లబ్బులు, పబ్బులు, స్టార్ హోటల్స్‌ల్లో సైతం మద్యం అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. నాన్-ప్రొప్రైటరీ క్లబ్‌లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లలో మద్యం నిల్వ, సరఫరా కోసం లైసెన్సులు జారీ చేసినప్పటికీ ఈ మూడు రోజుల పాటు మద్యం అందించడానికి అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు, మద్యం సరఫరాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

**8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశంలో మంత్రి కొండా సురేఖ.**

**హైదరాబాద్, 24 ఫిబ్రవరి (జనంసాక్షి)**



అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయం లో 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు (ఎస్ బిడబ్ల్యూఎల్) సమావేశం జరిగింది. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. అటవీ, జీవవైవిధ్య నిర్వహణ మెరుగుపరిచే దిశగా నిపుణుల సూచనలను ఆమె స్వాగతించారు. 7వ ఎస్బిడబ్ల్యూఎల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించిన మంత్రి.. జాతీయ వన్యప్రాణుల సంరక్షణ మండలి (ఎన్బిడబ్ల్యూఎల్) సమీక్షకు పంపిన పలు రాష్ట్ర ముఖ్య ప్రాజెక్టులపై ఆరా తీసారు. సమావేశంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి మాట్లాడుతూ 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు ఏర్పాటు తప్పనిసరిగా జరగాల్సిన అంశమని వివరించారు. జీఓ 52, 02.12.2024 ద్వారా తెలంగాణలో ఎస్బిడబ్ల్యూఎల్ అధికారికంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం నుంచి వెళ్లే మెదక్-యల్లారెడ్డి రహదారి విస్తరణకు అనుమతి మంజూరు, అటవీ ప్రాంతాల్లో ఓఎఫ్ సి లైన్ల ఏర్పాటు, ములుగులో 11 కేవీ విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణం, నాగార్జునసాగర్ డివిజన్‌లో పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి అనుమతి, యానిమల్ పాసేజ్‌ల మార్పుల కోసం 18 ప్రతిపాదనలు, మొబైల్ టవర్ల కోసం 13 ప్రతిపాదనలపై సమీక్ష. ఎన్బిడబ్ల్యూఎల్ కి పంపే ముందు అవసరమైన సవరణలపై చర్చ, మీ-సేవ ద్వారా యానిమల్-మ్యాన్ కాంఫ్లిక్ట్ బాధితులకు పరిహారం చెల్లించడానికి కార్పస్ నిధి గురించి చర్చించారు. అలాగే.. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ల నుంచి 1,088 కుటుంబాల పునరావాసం వివరాల పై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు, జాతీయ పార్కులు, ఇంకా పట్టణ పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, స్థానిక సేంద్రీయ చెట్లను ప్రాధాన్యతగా పెంచి, సహజ అటవీ వ్యవస్థను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సమావేశం చివర్లో బోర్డు సభ్యుల సూచనలను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్బిడబ్ల్యూఎల్ సభ్యులు, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, రామ్‌దాస్ నాయక్, ముఖ్య కార్యదర్శి నదీమ్, పీసీసీఎఫ్ దోబ్రియాల్, ఎలు సింగ్, మంత్రి పీఎస్ ఎంఎస్ఎస్ సోమరాజు, ఓఎస్డీ ఎన్ సుమంత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అమ్మాయిల అమ్మకం

**చాదర్‌ఘాట్‌లో ముఠా గుట్టు రట్టు**

**హైదరాబాద్ (జనంసాక్షి)**

హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్‌లో మానవ అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టయ్యింది. విదేశాల నుంచి అమ్మాయిలను నగరానికి తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్, చాదర్‌ఘాట్ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. చాదర్‌ఘాట్ సమీపంలోని మూసా నగర్ కేంద్రంగా మహిళల అక్రమ రవాణా జరుగుతుందని సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సోమవారం నాడు చాదర్‌ఘాట్ పోలీసులతో కలిసి ఆకస్మిక దాడులు చేసి ముఠాను పట్టుకున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ ముఠాలో నలుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అధిక సంపాదనకు ఆశపడిన సభ్యులు మహిళలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు

చెప్పి మయన్మార్ నుంచి యువతులు, బాలికలను హైదరాబాద్‌కు ఈ ముఠా సభ్యులు తెచ్చినట్లు గుర్తించారు. అలా హైదరాబాద్‌కు తీసుకొచ్చిన తర్వాత వారిని ఒక గదిలో బంధించి.. తాము చెప్పినట్లు వినాలని, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని భయపెడుతూ అమ్మకాలు చేపట్టేవారని తెలుసుకున్నారు. ఈ ముఠా సభ్యులు ఇప్పటివరకు ఎంతమందిని, ఎక్కడెక్కడ అమ్మకాలు పాల్పడ్డారో విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మహాశివరాత్రికి రామప్పలో ఏర్పాట్లు పూర్తి

**జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ దివాకర్ టిఎస్**

**ములుగు బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్,మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం.సంపత్ రావు,ఆర్డిఓ వెంకటేష్,డిఎస్పి రవీందర్,ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్,డిఎంహెచ్ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ ఉంటుందని చెప్పారు. పోలింగ్ సందర్భంగా 25న సాయంత్రం 4 గంటల నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ ఉంటుందని, ఎన్నికలు పూర్తయ్యే వరకు144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులుగా ఉండటం, ప్రచారం చేయడం నిషేధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం కూడా నిషేధమని తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం పటిష్టమైన నిఘా అమలు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రచార కార్యక్రమాల నిర్వహణకు వచ్చిన ఇతర జిల్లాల వ్యక్తులు జిల్లాలో ఉండొద్దని, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి పరిశీలన చేయాలని తెలిపారు. కళ్యాణ మండపాలు, హొటళ్లు, లాడ్జిలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ కూడా నిషేధమని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తుచ తప్పక పాటించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# వర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తా

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం**

**లింగాల గణపురం , ఫిబ్రవరి 24, (జనం సాక్షి ) :**



వచ్చేవర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటా నని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.లింగాల ఘన పూర్ మండలం నెల్లుట్ల జాతీయ రహదారి నుండి జీడికల్ వరకుగల అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువ, ఉప కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నియోజకవర్గంలో ని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల రైతులకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా ఎండను సైతం లెక్కచెయకుండా సుమారు 3గంటలు కాలువల వెంట తిరిగి క్షేత్రస్థాయిలో పనులను పరిశీ లించారు. నత్తనడకన నడుస్తున్న కాలువల పనుల పట్ల అసహనం తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారో సాయంత్రం లోగ రిపోర్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. జీడికల్ ఆలయాన్ని మరింతఅభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జనగామ నుండి జీడికల్ వరకు రోడ్డు మంజూరు అయిందని మే నెల వరకు పనులు ప్రారంభి స్తానని తెలిపారు. ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే 45లక్షలు మంజూరు చేసానని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి షెడ్యూల్ కులాల వర్గీకర ణకు కల్పించే మొట్ట మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవబో తుందని అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు కల్పించే మొదటి రాష్ట్రం కూడా తెలంగా ణ రాష్ట్ర మేనని అన్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగా ణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు టిక్కెట్లు ఇయ్యని రాజకీయ పార్టీలు మనకెందుకు?

**బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)**




బీసీలకు టికెట్లు ఇవ్వని రాజకీయ పార్టీలు మాకు అవసరమా అని పలు రాజకీయ పార్టీలపై బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంగ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రసన్న హరి కృష్ణ కు పట్టబద్రులు తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రస్తుతం జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరు అగ్రవర్ణ కులాలకు చెందిన అభ్యర్థులకే పార్టి టిక్కెట్లు ఇచ్చారే తప్ప ఎక్కడా కూడా బీసీ అభ్యర్థికి పార్టీ టిక్కెట్లు ఇవ్వలేదన్నారు. బీసీలు అంటే అంత చిన్న చూపు కనిపిస్తున్నారా, బీసీలకు టిక్కెట్లు ఇవ్వని రాజకీయ పార్టీలు ఉండి ఎందుకు లేకెందుకు ఆ పార్టీలు మనకు అవసరమా అని మండి పడ్డారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు 2029లో జరిగే సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటివి అని తెలిపారు. కావున బీసీలు అంతా ఏకమై తమ సత్తా చూపించే సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి: ఫిబ్రవరి 24(జనంసాక్షి)**

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆర్.బి.ఐ ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ఇంత నిర్లక్ష్యమా..?

**రోడ్డుపై ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు??**

**నిర్మల్ పట్టణం, ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**





నిర్మల్ పట్టణంలోని ఈద్గం చౌరస్తా నుండి సిద్దాపూర్ రోడ్ వరకు కరెంట్ స్తంభాలు తీసివేసి ఎలక్ట్రికల్ టవర్స్ నిర్మిస్తున్నారు.. ఈ ఎలక్ట్రికల్ టవర్ ప్రధాన రహదారిని ఆనుకొని నిర్మాణం చేస్తున్నారు.. అందుకోసం తవ్వకాలు జరిపిన అనంతరం తీసిన మొరం మట్టిని ప్రధాన రహదారిపై పోశారు.. ప్రధాన రహదారి కాస్త వన్వే రహదారిగా మారిపోయింది. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు కోరుతున్నారు.. పట్టణ పరిసర గ్రామ ప్రాంత రైతులు, పాల వ్యాపారులు, మార్కెట్ నిర్వాహకులు ఉదయం 3 గంటల నుంచి పట్టణానికి ఆ రహదారిపై రాకపోకలు నిర్వహిస్తుంటారు.. రాత్రిపూట వస్తున్న క్రమంలో గమనించక ఈ 15 రోజుల్లో ఎన్నో ప్రమాదాలు జరిగాయి.. ఇంకా జరుగుతూనే ఉన్నాయి.. ఈ రహదారి నీ ఆనుకొని విన్నర్స్ హై స్కూల్, ఆల్ఫోర్స్, శ్రీ చైతన్య హై స్కూల్, లాంటి పాఠశాలలు ఉండటంతో పాఠశాల పిల్లలకు, పాఠశాలలకు సంబంధించిన వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.. ఎలక్ట్రికల్ టవర్స్ కోసం తవ్విన మొరంను రోడ్డుపై వేసి అలాగే వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకనైనా నిర్లక్ష్యం వీడి సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు..

# మంచుప్పుల దళితుల భూమి ఇప్పించండి



**పాలకుర్తి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**

పాలకుర్తి మండలం మంచ్చిప్పుల గ్రామ దళితుల భూములను ఆక్రమించికొని భూస్వాములు గత పది సంవత్సరాలు గా అనేక విధాలుగా అణచి వేస్తూ,అక్రమ పోలీస్ కేసులు బనాయిస్తూ,
అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా సాదిక్ అలీ మంచుప్పుల దళితుల భూ సమస్య ను కమీషన్ చైర్మన్ కు వివరిస్తూ గ్రామంలోని దళితుల భూములలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం అక్రమంగా డబల్ బెడ్ రూమ్ లు కట్టిందని, అప్పుడు కనీస ఆశ్రయం లేని దళిత కుటుంబాలు వారి భూముల్లో కట్టిన డబల్ బెడ్ రూమ్ ల్లో తలదాచుకొని బ్రతుకుతున్న వారి ఇండ్లకు కరెంటు, కనీస త్రాగు నీరు ఇవ్వకుండా, కనీసం
మురికి కాలువ ల నిర్మాణం చేయకుండా వారిని ప్రతీ రోజు పోలీస్లు అధికారులు వేడిస్తూన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అయిన వారికీ అధికారికం గా డబల్ బెడ్ రూమ్ లు కేటాయించి అన్ని వసతులు కల్పించే విధంగా ప్రభుత్వానికి సిపారసు చేయాలనీ, అవసరం అయితే ఎస్సి ఎస్టీ కమీషన్ ఒకసారి ఈ గ్రామాన్ని సందర్శించాలని సాదిక్ అలీ కమీషన్ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సాదిక్ ఫౌండేషన్ సిబ్బంది, రాష్ట్ర దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర సభ్యులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు కాలనీవాసుల విజ్ఞప్తి**

**వనపర్తి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**



వనపర్తి జిల్లా కేంద్రంలోని అన్ని డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు సోమవారం వినతి పత్రాలను అందజేశారు. పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటా రని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభి ంచలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు
గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తాచాటిన సోమ శ్రీయాన్

**వరంగల్ ప్రతినిధి: ఫిబ్రవరి 24 (జనం సాక్షి)**



తేజస్విని ఉన్నత పాఠశాల విద్యార్థి సోమ శ్రీయాన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో మరోసారి తన సత్తా చాటాడు. కరాటే కటాస్ విభాగంలో వివిధ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ సూపర్ లకు మంత్రజాలం అనిపించేలా శత్రువులు మట్టికరిపించి విజయ కేతనం ఎగురవేసిన 2025 కుమేటే విభాగంలో ప్రథమ స్థానం లేని వెల్లడతో పాఠశాల ఉపాధ్యాయులు రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ శ్రీయాను అభినందించారు. ఆంధ్రప్ర దేశ్ లోని పల్నాడు జిల్లాలో ఆదివారం జరిగిన అల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2025 ఈవెంట్ లో కుమిటే విభాగంలో ప్రథమ స్థానం, కటా విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి ఛాంపియన్స్ ట్రోఫీలను గెలు చుకున్నాడు. పాల్గొన్నప్రతి పోటీలో విజయం సాధిస్తూ సోమ శ్రీయాన్ అందరిని అశ్చర్యంలో ముంచెత్తుతున్నాడు. భవిష్యత్తులో సోమ శ్రీయాన్ మరిన్ని గెలుపు శిఖరాలను అధి రోహించాలని ఆశిద్దాం. చిన్నతనం లోనే మెరుగైన ప్రదర్శన ప్రదర్శిస్తూ ప్రతిభను కనపరుస్తుండడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు

**ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి)**




ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని, బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగల్ పేట్ లో బస్టాండు ను సందర్శించారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ప్రయాణికులకు కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని అన్నారు.
దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి కాకుండా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మార్కెటింగ్ పందు తదితరులున్నారు .

## మిర్చి, మొక్కజొన్న రైతులతో మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు

**మహబూబాబాద్ (జనంసాక్షి)**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత,తక్కళ్లపల్లి రవీందర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డును సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంగణంలోని మిర్చి, మొక్కజొన్న రైతులతో వారు మాట్లాడి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పాలనలో రైతులకు జరుగుతున్న అన్యాయాలను ఎమ్మెల్సీ కవిత వివరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25 ఫిబ్రవరి 2025

# ప్రత్యేక నిధులు కేటాయించండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన రైతు కమిషన్.. రైతులతో వ్యవసాయదారులతో కౌలు రైతులతో కలిసి అభిప్రాయ సేకరణ చేపట్టిందని, కూరగాయలు,పండ్లు పులతోటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నా, దిగుబడి రావాలన్నా రైతులకు సబ్సీడీ పథకాలు తేవాలన్నారు. అయితే గ్రౌండ్ వాటర్ పై ఆధారపడిన రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదేవిదంగా చాలావరకు రైతులు ప్రకృతి వ్యవసాయానికి మొగ్గు చూపుతున్నారని గుర్తుచేశారు. దీనికి కూడా ప్రభుత్వం ఇంపార్టెంట్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో అమల్లో ఉంది. వ్యవసాయ రంగానికి కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఉద్యాన వన పంటలు సాగుచేసే రైతులకు ఉపాధి హామీ ని అనుసంధానం చేయాలన్నారు. ఇక పసుపు, కూరగాయలు, పూలతోటలు పండించే వారికీ యాంత్రీకరణ పద్ధతులు అవసరం ..అందులో చిన్న యంత్ర పరికరాలు ఇస్తే మంచిదని కమిషన్ కోరింది. రాష్ట్రంలో చిన్న కమతాలు ఎక్కువగా ఉండడం వల్ల వారికీ మరింత మేలు జరుగుతుందన్నారు. కోతుల బాధ నివారణకై ఏకైక మార్గం సోలార్ ఫెన్సింగ్ ఒక్కటే మార్గం. రైతులు దీనిని ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వం సబ్సీడీ ఇస్తే హార్టికల్చర్ పంట ఉత్పతులు మరింత పెరుగుతాయన్నారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రైతు కమిషన్ ఇచ్చిన లేఖకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించినట్లు రైతు కమిషన్ తెలిపింది.

# టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు స్నిఫర్ డాగ్‌లు





- దెబ్బతిన్న కన్వర్ కు మరమ్మతులు
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి
- సంఘటన స్థలంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి
- మంత్రి కోమటిరెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష

**అచ్చంపేట , ఫిబ్రవరి 24 (జనం సాక్షి) :** ఎస్ఎల్‌బిసి దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్‌లో తనిఖీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషన్లను సమర్ధవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ (ర్యాట్ హోల్ టీమ్)మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు టన్నెల్ లో ఉన్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయింబవల్లు పని చేస్తున్నాయి. టన్నెల్‌లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. నేడు సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , స్థానిక ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హైడ్రా కమీషనర్ రంగనాధ్, ఆర్మీ, నేవి, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, మోర్త్ , నవయుగ, ఎస్‌సీసీఎల్, జేపి సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ వారు సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న ఒక అధికారి మొబైల్ ఫోన్ రింగ్ అయిందని, దాని ప్రకారం సిగ్నల్ తో వారి లొకేషన్ గుర్తించామన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుదారులకు
# హైడ్రా వినతి

- కోర్టులో ఉన్న అంశాలను ఫిర్యాదులో తప్పనిసరిగా పేర్కొనండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** హైడ్రా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదులు చేస్తున్నప్పుడు.. ఆ సమస్యలకు సంబంధించిన అంశాలు సివిల్, హైకోర్టులో పెండింగ్ ఉంటే.. ఆ వివరాలను ఫిర్యాదులో తప్పకుండా పేర్కోవాలని హైడ్రా కోరింది. సివిల్, హైకోర్టులో పెండింగ్ కేసుల వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచి పెట్టిన పక్షంలో ఫిర్యాదుదారులపై చర్యలుంటాయని హైడ్రా హెచ్చరించింది. వ్యక్తిగత వివాదాలు లేదా ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సమస్యలను హైడ్రా పరిష్కరించదు. ప్రభుత్వ భూములతో పాటు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాలకు సంబంధించిన అంశాలనే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని హైడ్రా ప్రజలను కోరింది.

# బీఆర్ఎస్ స్కాంలన్నీ అప్పజెప్పండి

- దోషులందరినీ బొక్కలో వేస్తాం
- ఓటమి భయం సీఎంలో కన్పిస్తోంది
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ స్కాం వివరాలను అప్పగిస్తే తాము కేంద్ర ప్రభుత్వంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగమంతా పచ్చి అబద్దాలు, అర్ధ సత్యాలతో నిండిపోయిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధికి ఓటమి ఖాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోందన్నారు. చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవన్నారు. ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇయాళ రేవంత్ రెడ్డి గారు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేం ఉన్నామా? అనే అనుమానం వస్తోందన్నారు. 'కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దొచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే. లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరెందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు?' అని ప్రశ్నించారు. 'బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్దాలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారు. మరి ఆనాడెందుకు ముస్లిం జనాభా గురించి సీఎం నిలదీయలేదు? రాష్ట్రంలో ఉన్న ముస్లింల్లో 80 శాతం మందిని బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బీసీ బిడ్డల పొట్టకొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? బరాబర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాం. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి బీసీ బిల్లు పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మేం తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

# 43 శైవక్షేత్రాలకు 3,000 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు వెళ్లేందుకు 43 శైవక్షేత్రాలకు 3,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ ప్రత్యేక బస్సులు ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 వరకూ అందుబాటులో ఉంటాయని భక్తులకు తీపి కబురు చెప్పింది. శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతోపాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప ఆలయాలకు సైతం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లాలనుకునే భక్తులకు ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేబీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ ప్రాంతాల్లో బస్సులు అందుబాటులో ఉంటాయని టీజీఎస్?ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక బస్సుల టికెట్ ధరలను 50 శాతం వరకూ పెంచినట్లు ఆయన వెల్లడించారు. అయితే సాధారణ సర్వీసుల టికెట్ ఛార్జీలలో ఎలాంటి మార్పులు చేయలేదని సజ్జనార్ పేర్కొన్నారు. మరోవైపు ఏడుపాయలకు వెళ్లే ప్రత్యేక బస్సులకు సవరించిన ఛార్జీలు ఫిబ్రవరి 26– 28 మధ్య వర్తిస్తాయని ఆయన తెలిపారు. గత శివరాత్రి కంటే ఈసారి ఆర్టీసీ యాజమాన్యం 809 అదనపు ప్రత్యేక బస్సులను నడుపుతోందని చెప్పుకొచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక సేవలను ఉపయోగించి దేవాలయాలకు సురక్షితంగా వెళ్లి దర్శనం చేసుకోవాలని సజ్జనార్ ఆకాంక్షించారు. అయితే మహాశివరాత్రి ప్రత్యేక బస్సులలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం అమలులో ఉంటుందని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. వెబ్‌సైట్‌లో బస్ టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చని చెప్పారు. మహా శివరాత్రి ప్రత్యేక బస్సుల గురించి మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సజ్జనార్ సూచించారు.

# మిర్చికి మాత్రం మద్ధతు ధర సాధించాలి

- కేసముద్రం మిర్చి యార్డును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**మహబూబాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి ఢిల్లీ పోతారా... ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారా... ఏం చేస్తారో మాకు సంబంధం లేదు. కానీ కచ్చితంగా రూ. 25 వేల మద్ధతు ధర సాధించాల్సిందే అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, ఇక్కడ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదని విమర్శించారు. సోమవారం ఎమ్మెల్సీ కవిత కేసముంద్రం మిర్చి యార్డును సందర్శించారు. కష్టాలను, ఇబ్బందులు, మిర్చి ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మాట్లాడుతూ...ధరలు తగ్గి రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ. 25 వేలు ఉండగా... అది ఈ సారి రూ. 11 వేలకు పడిపోయిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రూ. 2–3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చితో పాటు కూడా పసుపు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. మహబూబాబాద్ – కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టే ఉంటారని, ఓటుకు నోటు కేసులో కూడా ఒకరు ఏ1, మరొకరు ఏ3గా ఉన్నారని, అయినా కూడా మిర్చి రైతుల కష్టాలు సీఎంకు చెప్పడానికి వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని, లేదంటే రైతుల తరపున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.

# చట్ట సభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి



- కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్ డిమాండ్
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి
- ఆల్కా లంబకు వినతిపత్రం ఇచ్చిన ఇందిరా శోభన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** చట్ట సభల్లో మహిళలకు కేటాయించనున్న 33 శాతం సీట్లలో, బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబాకు ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆల్కలంబాను కలిసి, ఆమెకు ఇందిరా శోభన్ వినతిపత్రాన్ని సమర్పించారు. 33 శాతం సీట్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే, ఆయా వర్గాల్లోని మహిళా నాయకురాళ్లకు అన్యాయం జరుగుతుందన్నారు. అగ్రవర్ణ మహిళలకు ఉన్న రాజకీయ పలుకుబడి, ఆర్థిక శక్తుల అండ, ఇతర వర్గాల్లోని మహిళలకు లేవన్నారు. ఈ నేపథ్యంలోనే మహిళలకు కేటాయించే సీట్లలోనూ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల మహిళల సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చే కాంగ్రెస్ పార్టీ, జాతీయ స్థాయిలో ఈ అంశంలో ఓ స్టాండ్ తీసుకోవాలని ఇందిరా శోభన్ విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పార్లమెంటులో కొట్లాడుతున్న ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఆల్క లంబాను ఇందిరా శోభన్ కోరారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సాధికారత చేకూరాలంటే, చట్ట సభల్లో వారి వాటా వారికి దక్కాల్సిన అవసరం ఉందని రాహుల్‌గాంధీ గారు గ్రహించి, బీసీ ఎజెండాను ఎత్తుకున్నారు అని ఇందిరా శోభవన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళా కాంగ్రెస్ తరపున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే, తెలంగాణలో కూడా సీఎం రేవంత్‌రెడ్డిగారు కులగణన చేయించారని ఇందిరా శోభన్ పేర్కొన్నారు.

# శ్రీలంక అదుపులో 700పైగా బోట్లు

**చెన్నై, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** తమిళనాడులోని రామేశ్వరంలో మత్స్యకారులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. శ్రీలంక నేవీ నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను, పడవలను వంటనే విడుదల చేయాలని మత్స్యకారుల సంఘం డిమాండ్ చేస్తోంది. 700కిపైగా బోట్‌లను హార్బర్‌లో నిలిపివేయడంతో రామేశ్వరంలోని ఫిషింగ్ హార్బర్ నిర్మానుష్యంగా మారింది. శ్రీలంక నేవీ నిర్బంధించిన బందీలను వెంటనే విడిపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు రామేశ్వరం మత్స్యకారుల సంఘం కార్యదర్శి సగాయం పేర్కొన్నారు. మత్స్యకారుల బోట్లను వేలం వేయకుండా చూడాలని కోరారు. త శనివారం రామేశ్వరం నుండి 440 బోట్లలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. పాల్క్‌బే సముద్ర ప్రాంతంలో చేపల వేట సాగిస్తుండగా, శ్రీలంక నేవీ అధికారులు పెట్రోలింగ్ బోట్‌లో అక్కడికి చేరుకున్నారు. అంతర్జాతీయ సముద్ర సరిహద్దును దాటారంటూ 5 పడవలను, 32 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు.

# కుంభమేళా గురించి తప్పుడు కథనాలపై అధికారుల చర్యలు

- 140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్

**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి24 (జనంసాక్షి) :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడించారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370